

సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

మహబూబ్‌నగర్
నాగర్‌కర్నూల్
జోగులాంబగద్వాల్
నారాయణపేట
వనపర్తి

బుధవారం 6 ఆగస్టు 2025 | పేజీలు 8


# రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

- ప్రభుత్వ రాయితీలు సద్వినియోగం చేసుకోవాలి
- జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి
- భూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో ఆయిల్ ఫాం తోటల సందర్శన



**మహబూబ్‌నగర్, మేజర్‌న్యూస్:** రైతులు ఆయిల్‌ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇస్తూ ఆర్థికంగా బలోపేతం కావాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం భూత్పూర్ మండలం తాటికొండ గ్రామంలో జిల్లా కలెక్టర్ ఆయిల్ ఫాం తోటలను సందర్శించారు. గ్రామంలో4.5ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుచేస్తున్న మహిళా రైతు అర్.మంజుల తోటలో గెలలు కోతకు వచ్చిన సందర్భంగా కత్తిరింపులు ద్వారా వస్తున్న దిగుబడి పరిశీలించారు. ఇప్పటి వరకు 29 మెట్రిక్ టన్నుల తాజా ఆయిల్ ఫాం గెలలను కోసి కంపెనీకి విక్రయించినట్లు, తద్వారా 4 లక్షల 32 వేల ఆదాయం లభించిందని కలెక్టర్ కు రైతు తెలిపారు.ఫ్రీ యూనిట్ కంపెనీ వారు ఈ గెల లను ప్రభుత్వం నిర్దేశించిన ధరల ప్రకారం కొనుగోలు చేసి రైతులకు పేమెంట్ చేస్తారు. అక్కడే సందర్శనకు వచ్చిన హస్నాపూర్ గ్రామానికి సంబంధించిన ముగ్గురు, లేత ఆయిల్ పామ్ తోటల కలిగిన రైతులతో సాగు వివరముల గురించి కలెక్టర్ చర్చించారు. శేఖర్ రెడ్డి, నరసింహ రెడ్డి, చంద్ర శేఖర్ రెడ్డి ముగ్గురు రైతులతో కలెక్టర్ ఆయిల్ ఫాంసాగు పై చర్చించారు. ఇదే గ్రామంలోని ఆయిల్ ఫాం సాగు మూడో సంవత్సరం సాగుచేస్తున్న ఎగ్గని నరసింహులు 25 ఎకరాలు ఆయిల్ ఫామ్ చేస్తున్న రైతుతోటను, కొత్త ములగర గ్రామంలో 2.25 ఎకరాలు ఆయిల్ ఫాం సాగు చేస్తున్న చింతకాయల రాములు తోటను సందర్శించారు. తోటలో మొక్కల మధ్య మొదటి 4 సంవత్సరాలు అంతర పంటల సాగు, మెయింటెన్స్ నిధుల విడుదల, యంత్ర పరికరాల అవసరము, డ్రిప్ ఇరిగేషన్‌లో తోడ్పాటు, ఫారం పాండ్‌ల వాడకం, కలెక్షన్ సెంటర్‌ల ఏర్పాటు గురించి రైతులను వివరంగా అడిగి తెలుసు కున్నారు. ఆయిల్ పామ్ తోటలు నాటుటకు ప్రోత్సాహంగా, ప్రభుత్వం నుండి ఎకరాకు 50 వేల రూపాయలు మొదటి నాలుగు సంవత్సరంలో మొక్కలపై ఖరీదు, మొక్కల ఖరీదు పై మరియు డ్రిప్ ఇరిగేషన్ సిస్టం కొరకు సబ్సిడీ అందించబడుతుందని కలెక్టర్ తెలిపారు మొక్కలకై 11 వేల రూపాయలు, డ్రిప్పు కొరకై 21 వేల రూపాయలు, మెయింటెనెన్స్ కొరకై 16,800 రూపాయలు ఒక ఎకరాకు సబ్సిడీ ప్రభుత్వ తరఫున రైతులకు అందించడం జరుగుతుంధని, రైతులు ప్రభుత్వ రాయితీ సద్వినియోగం చేసుకుని లాభదాయక ఆయిల్ ఫాం సాగు చేయాలని కోరారు. మహబూబ్ నగర్ జిల్లాలో, 4298 ఎకరాల విస్తీర్ణంలో ఆయిల్ పాం తోటలు సాగు చేసినట్లు తెలిపారు. ఇట్టి తోటల్లో 39 రైతులకు

మిగతా 2లో

# అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశించారు. టి.జి. ఎంఎస్ఐడిసీ ప్రాజెక్టు పరిధిలో రూ.26 కోట్ల వ్యయంతో నారాయణపేట మండలంలోని అప్పక్ పల్లి వద్ద గల ప్రభుత్వ మెడికల్ కళాశాల/జిల్లా ఆస్పత్రి పక్కన కొనసాగుతున్న నర్సింగ్ కాలేజ్, రూ.40 కోట్ల నిధులతో చేపట్టనున్న ఎంసీహెచ్ ( మెటర్నిటీ చైల్డ్ హెల్త్) సెంటర్ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. ముందుగా నర్సింగ్ కాలేజ్ నిర్మాణ పనులను చూసిన కలెక్టర్ పనుల్లో వేగం పెంచాలని అధికారులకు సూచించారు. నర్సింగ్ కాలేజ్ భవనంతో పాటు చుట్టూ ప్రహరీని ఏర్పాటు చేయాలన్నారు. అయితే కాలేజ్ కి అటు వైపు కొంత స్థలం ఆక్రమణ కు గురవు తుందని అధికారులు కలెక్టర్ దృష్టికి తీసుకు రావడంతో స్పందించిన కలెక్టర్ వెంటనే సర్వే చేయించి కాలేజ్ కి కేటాయించిన స్థలాన్ని పూర్తి స్థాయిలో



మిగతా 2లో

# ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** మహిళా సంఘాలను బలోపేతం చేసి ఆర్థికంగా, ఉన్నతంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి సంబరాలు నిర్వహిస్తున్నట్లు గద్వాల శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి అన్నరు. గద్వాల పట్టణంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో స్థానిక శాసనసభ్యులు బండ్ల కృష్ణమోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, మహిళలు ఆర్థికంగా ఎదిగే విధంగా ప్రభుత్వం అనేక కార్యక్రమాలు చేపట్టిందని, ఇందిరా మహిళా శక్తి ద్వారా కోటి మంది మహిళలకు కోటీశ్వరులు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళు తుందన్నారు. ఇందులో భాగంగా గద్వాల నియోజక వర్గం అభివృద్ధి కోసం 3500 ఇద్దరమ్మా గృహాలను మహిళల పేరున మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. సంక్షేమ ఫలాలు ప్రతి ఒక్కరికి అందేలా నిరుపేద కుటుంబాలకు కొత్త రేషన్ కార్డులు అందించి, రేషన్ కార్డుల ద్వారా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. ప్రభుత్వం ఏర్పడిన వెంటనే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సదుపాయం కల్పించడం జరిగిందని గుర్తు చేశారు. మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకుల ద్వారా రుణాలు అందజేసి బస్సులకు యజమానులు

మిగతా 2లో



# పోలీస్ కాదు చీటర్..

- నకిలీ ఇంటి పత్రాలు సృష్టించి రూ : రెండు కోట్ల 61 లక్షల 89వేలు దోపిడి
- పోలీసు భద్రత శాఖ. ఐఓబి.ఎల్ఐ సి.హెచ్‌డిఫ్‌సి. బ్యాంకులకు కుచ్చుటోపి
- ఐదుగురు స్నేహితులతో కలిసి అక్రమాలకు స్కెచ్
- అక్రమ సంపాదన.. జల్సా లకు అలవాటు పడిన కానిస్టేబుల్ బండారు రాకేష్
- మీడియాకు వివరాలు వెల్లడించిన ఎస్పీ రావుల గిరిధర్



**వనపర్తి ప్రతినిధి మేజర్ న్యూస్ :** పోలీస్ కాదు చీటర్.. వనపర్తి జిల్లా కేంద్రంలో ఓ కానిస్టేబుల్ చేసిన నిర్వాహకం యావత్ పోలీస్ శాఖకు తల వంపులు తెచ్చిపెట్టింది.. వనపర్తి పట్టణానికి చెందిన కానిస్టేబుల్ బండారు రాకేష్ వనపర్తి పట్టణ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్నారు. 2007 సంవత్సరంలో పోలీస్ శాఖలో కానిస్టేబుల్‌గా చేరిన బండారు రాకేష్ వనపర్తి సబ్ డివిజన్ తో పాటు జిల్లాలోని వివిధ పోలీస్ స్టేషన్లో విధులు నిర్వహించారు అక్రమ సంపాదన జల్సాలకు అలవాటు పడిన కానిస్టేబుల్ తన ఐదు గురు స్నేహి తులతో కలిసి ఘరానా మోసానికి పాల్పడ్డాడు. వనపర్తి పట్టణంలోని పలు ప్రాంతాల్లో మూడు ఇండ్లను తన స్నే హితుల పేరు మీద కొన్నట్లుగా ఫేక్ సర్టిఫికెట్లు తయారు చేశాడు. పోలీస్ శాఖకు చెందిన భద్రత రుణాలు. ఐఓబి. ఎల్ఐసి. హెచ్ డి ఫ్ సి. బ్యాంకుల నుండి రెండు కోట్ల 61 లక్షల 89 వేల రూపాయలను రుణాల రూపంలో తీసుకొని బ్యాంకులకు కుచ్చుటోపి పెట్టాడు.. 2023 జూన్ 22 తేదీన నేరం జరగగా గత కొన్ని రోజులుగా బ్యాంకులకు తిరిగి రుణాలు చెల్లించకపోవడంతో పాటు తప్పించుకుని తిరుగుతున్న కానిస్టేబుల్ రాకేష్ పై హైదరాబాద్ పోలీస్ భద్రత కార్యాలయం

మిగతా 2లో

## రైతులు ఆయిల్ ఫామ్ సాగుకు ప్రాధాన్యత ఇవ్వాలి

(మొదటిపేజీ తరువాయి)

చెందిన 255 ఎకరాల నుండి, 500 మెట్రిక్ టన్నుల ఆయిల్ పామ్ తాజాగెలల ఉత్పత్తి జరిగిందని ఉద్యాన శాఖ అధికారి వేణు గోపాల్ వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యాన అధికారి శ్రీ వేణుగోపాల్, ఉద్యాన అధికారులు అనిల్ కుమార్, స్వప్న శ్రీ యూనిక్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆయిల్ ఫామ్ కంపెనీ తరఫున జోనల్ మేనేజర్ రాకేష్, జిల్లా ఏరియా మేనేజర్ బాలరాజ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి నిర్మాణ పనులను వేగంగా పూర్తి చేయాలి

(మొదటిపేజీ తరువాయి)

స్వాధీనం చేసుకోవాలని స్థానిక తహసిల్దార్ అమరేంద్ర కృష్ణ ను ఆదేశించారు. అనంతరం పక్కనే ఉన్న ప్రభుత్వ ఆసుపత్రి వద్దకు వెళ్లిన కలెక్టర్ ను మెడికల్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ సంతోష్ కుమార్, మిగతా ప్రొఫెసర్లు, వైద్యులు ఆస్పత్రి కి తాగునీటి వసతి, ప్రధాన రహదారి నుంచి ఆస్పత్రి వరకు వీధి దీపాలు అవసరమని కోరారు. సంబంధిత అధికారులతో మాట్లాడి సమస్యను పలకరిస్తానని ఆమె తెలిపారు. ఆస్పత్రి ఆవరణలోకి వచ్చిన ఆర్టీసీబస్‌ను చూసిన కలెక్టర్ అక్కడే ఉన్న ఆర్టీసీ డిపో మేనేజర్ లావణ్యతో మాట్లాడి ఆస్పత్రికి వచ్చే రోగుల సంఖ్యను దృష్టిలో ఉంచుకుని ప్రధాన రహదారి నుంచి ఆసుపత్రి ఆవరణలోకి బస్సులను నడిపించాలని సూచించారు. రూ.8.50 కోట్ల తో చేపట్టిన హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ లో ఇంకా మిగిలిపోయిన డోర్స్, కిటికీలు, ఇతర ఎలెక్ట్రికల్ పనులను కూడా త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. అలాగే సెంటర్ చుట్టూ ప్రహరీ నిర్మాణం, సీసీ రహదారి నిర్మాణం, టాయిలెట్ బ్లాక్ పనుల కోసం అదనంగా రూ.4 కోట్లు మంజూరు అయ్యాయని, ఆయా నిర్మాణ పనులను తొందరగా ప్రారంభించి పూర్తి చేసి హ్యాండ్ లూమ్ స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ను ప్రారంభానికి సిద్ధం చేయాలని కలెక్టర్ టీజీ ఎంఎస్ఐడీసీ అధికారులకు సూచించారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీ ఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ ఈ కృష్ణ మూర్తి, తహసీల్దార్ అమరేందర్ కృష్ణ, ఏ ఈ సాయి మురారి తదితరులు పాల్గొన్నారు.

## మహిళల రక్షణకు షీటీం అండ : షీటీం ఇంచార్జి తెజేశ్విని



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** మహిళల రక్షణకు సిటీంగ్ అండగా ఉంటుందని జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు పోలీస్ షీ టీం బృందం గద్వాల మండలం గోనుపాడులోని కేజీబీవీ స్కూల్ నందు విద్యార్థులకు షీ టీం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా షీటీం ఇంచార్జి తెజేశ్విని మాట్లాడుతూ మహిళల భద్రత మరియు ఆన్లైన్ మోసాలపై మరియు యాంటీ డ్రగ్స్, గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి తెలియజేశారు. ఎవరైనా వేధింపులకు గురిచేస్తే మహిళలు విద్యార్థులు భయపడకుండా 8712670312 నంబర్‌కు ఫోన్ చేసి సమస్య తెలపాలని కోరారు. ఫోన్‌చేసిన వారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని స్పష్టం చేశారు. ఎవరైనా ఆన్లైన్ మోసాలకు గురైతే సైబర్ క్రైమ్ హెల్ప్ లైన్ నెంబర్ 1930 కి సమాచారం ఇవ్వాలని, అలాగే మహిళలకు ఏదైనా ప్రమాదం ఉన్నట్లయితే, బెదిరింపులకు గురైతే వెంటనే డయల్- 100 నంబర్ కు డయల్ చేయాలని తెలిపారు. ఈ కార్యక్రమం స్కూల్ హెచ్.ఎం.శ్రీదేవి, షీ టీమ్ సభ్యులు శేషన్న, లోకేశ్వరి, హన్మంతు, మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంపిక



**కృష్ణ మేజర్ న్యూస్:** మండలంలోని కున్ని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి క్రీడా అథ్లెటిక్స్ పోటీలకు ఎంపికైనట్లు మంగళవారం ప్రధానోపాధ్యాయురాలు సంతోషి అన్నారు. జూలై 26 శనివారం నారాయణ పేట జిల్లా మినీ స్టేడియంలో నిర్వహించిన జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు 60 మీటర్లలో శివాని ,600 మీటర్లో లాంగ్ జంప్ లో మల్లికార్జున ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానం సాధించి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా ఎండి సన,స్వప్న ద్వితీయ స్థానం సాధించారన్నారు. ఆగస్టు 6, 7 తేదీల్లో హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో శివాని ,మల్లికార్జున్ పాల్గొంటారన్నారు. ఈ సందర్భంగా రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులకు ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ప్రశంస పత్రాలు అందజేసి వారిని అభినందించారు. రాష్ట్రస్థాయిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి జాతీయస్థాయికి చేరుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నర్సిములు, నరేందర్, ఖాసీం అలీ, సౌమ్య ఉష,భారతి, విద్యార్థులు పాల్గొన్నారు.

## తులాభారంలో శక్తిపీఠం స్వామీజీ జన్మదిన వేడుకలు



**నారాయణపేట జిల్లాప్రతినిధి మేజర్‌న్యూస్:** శక్తి పీఠం ఆధ్వర్యములో ఘనంగా అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం 5వ వార్షికోత్సవం, స్వామీజీ 46వ జన్మదిన వేడుకలు తులాభారంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక శక్తి పీఠం శ్రీ సంత్ మత మూల మహా సంస్థానంలో అత్యంత వైభవంగా స్వామీజీ 46వ జన్మదినోత్సవ వేడుకలు భక్తుల మధ్య ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో శక్తి పీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా.స్వామి శాంతానంద పురోహిత్ జన్మదినోత్సవ సందర్భంగా బెల్లం, బియ్యంతో తులాభార కార్యక్రమం అంగరంగ వైభవంగా నిర్వహించారు. అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం 5వ వార్షికోత్సవం సందర్భంగా అన్నపూర్ణేశ్వరి నిత్యాన్నదాన సత్రం సేవకులను సైతం ఘనంగా సన్మానించారు. అనంతరం శక్తిపీఠం వ్యవస్థాపకులు పూజ్యశ్రీ డా స్వామి శాంతానంద పురోహిత్ భక్తులను ఉద్దేశించి అనుగ్రహ భాషణం చేశారు. ఈ కార్యక్రమంలో శక్తి పీఠం ట్రస్ట్ సభ్యులు, శక్తి పీఠం కుటుంబ సభ్యులు, శ్రేయోభిలాషులు, భక్తులు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## అదుపు తప్పిన ఆర్టీసీ బస్సు, ప్రయాణికులు సురక్షితం



**కల్వకుర్తి మేజర్ న్యూస్:** వాగులో ఆర్టీసీ బస్సు అదుపు తప్పిన ఘటన కల్వకుర్తి మండలం రఘుపతి పేటలో చోటుచేసు కుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం లింగాల మండల కేంద్రం నుండి హైదరాబాదు కు వస్తున్న ఆర్టీసీ బస్సు కల్వకుర్తి మండలం రఘుపతి పేట, రామగిరి మధ్య వాగులో నుండి రోడ్డు దాటుతున్న నేపథ్యంలో ఎదురుగా వస్తున్న కారును తప్పించబోయి వాగులో ఉన్న రోడ్డు నుండి అదుపు తప్పిందని తెలిపారు, ఈ ఘటనతో ఏలాంటి ప్రమాదం జరగకుండా బస్సులో ఉన్న ప్రయాణికులు సురక్షితంగా బయటపడ్డారు. సమాచారం తెలుసుకున్న కల్వకుర్తి డిపో మేనేజర్ సుభాషిని వెంటనే ఘటన స్థలానికి చేరుకున్నారు. ప్రత్యేక టీం, స్థానికులతో కలిసి జెసిబి సాయంతో బస్సును వాగులో నుండి బయటకు తీయడం జరిగిందని డిఎం తెలిపారు, మరో బస్సును ఏర్పాటుచేసి అక్కడి నుండి ప్రయాణికులను పంపించినట్లు డీఎం చెప్పారు, ఈ ఘటనతో ఎవరికి ఎలాంటి ప్రమాదం జరగలేదని డిపో మేనేజర్ సుభాషిని పేర్కొన్నారు.

## ఘనంగా బీఆర్ఎస్ నాయకుడు కేతవత్ రవి నాయక్ జన్మదిన వేడుకలు

### - శుభాకాంక్షలు తెలిపిన మాజీ మంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి



**బాలానగర్ మేజర్‌న్యూస్:** బాలానగర్ మండలం జాలుగడ్డ , బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు కేతావత్ రవి నాయక్ జన్మదిన వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి. మాజీ ఎమ్మెల్యే, మాజీమంత్రి డాక్టర్ లక్ష్మారెడ్డి కేక్ తినిపించి రవి నాయక్ కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అలాగే పలువురు బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు రవి నాయక్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి కేక్ తినిపించారు. తన జన్మదిన సందర్భంగా శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేసిన ప్రతి ఒక్కరికి రవి నాయక్ ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాక్షరత మరియు జన సురక్ష

### - కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహనలి

**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని మొగ్దంపూర్ గ్రామ పంచాయితీ కార్యాలయంలో ప్రధానమంత్రి జీవన్ జ్యోతి, కేంద్ర ప్రభుత్వ ఇన్సూరెన్స్ పథకాలపై అవగాహన సదస్సు మంగళవారం ఆర్బిఐ మార్గదర్శకాల ప్రకారం నిర్వహించారు ఆర్థిక సాక్షరత కౌన్సిలర్ చాంద్ సుల్తానా మాట్లాడుతూ పొదుపు బ్యాంక్ కార్డులు, ఇన్సూరెన్స్, పెన్షన్, ప్రభుత్వ సౌకర్యాలు మరియు డిజిటల్ మోసాల గురించి అవగాహన కల్పించారు, ఈ కార్యక్రమంలో యాక్సిస్ లైవ్ హుడ్ ఫౌండేషన్, హెచ్డిఎఫ్సి, సెక్యూరిటీస్, డిఎఫ్ఐ, నారాయణపేట వికారాబాద్ జిల్లాల డిప్యూటీ ప్రాజెక్టు మేనేజర్ మంజునాథ్, క్లస్టర్ కో-ఆర్డినేటర్ హరిలత, తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ కాదు చీటర్..

(మొదటిపేజీ తరువాయి)

అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ జి కృష్ణ మోహన్ ఫిర్యాదు చేయడంతో పోలీసులు విచారణ ప్రారంభించారు. ఫిర్యాదును ఎస్పి రావుల గిరిధర్ వనపర్తి డిఎస్పి వెంకటేశ్వర్లు కు అప్పగించారు డీఎస్పీ నేతృత్వం లో సిఐ కృష్ణయ్య పట్టణ ఎస్సై హరిప్రసాద్ క్షేత్రస్థాయిలో విచారణ జరిపి రాకేష్ పై కేసు నమోదు చేశారు. మంగళవారం రాకేష్ ను అరెస్టు చేసి మీడియా ముందు ఉంచిన వనపర్తి జిల్లా ఎస్పీ మీడియాకు మోసానికి సంబంధించిన వివరాలను వెల్లడించారు ఎస్పీ సమాచారం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి.

**ఫిర్యాదుదారుడి వివరాలు :** శ్రీ.జి.కృష్ణ మోహన్ లక్ష్మి మనోహర్ రావు, వయస్సు: 51 సంవత్సరాలు, వృత్తి: %ూూ% భద్రత ఆఫీస్ హైదరాబాద్

**నిందితుల వివరాలు :** 1) బందారు రాకేష్ %ూ/ూ% కొండన్న వ,, 37 కులం బీ మున్నూరు కాపు వృతి బీ పోలీస్ కానిస్టేబుల్ %తీ/శీ% బందారు నగర్ వనపర్తి. 2) పోతు హరీష్ కుమార్ ఏ నాని %ూ/ూ% శ్రీనివాసులు వ,, 33 కులం బీ మున్నూరు కాపు వృతి బీ ప్రవేట్ జాబు చిట్యాల గ్రామం వనపర్తి. 3) తాళ్ళపల్లి మల్లేష్ ఏ పొట్టి మల్లేష్ రాములు వ,, 32,కులం బీ ఉప్పర వృతి బీ ప్రవేట్ జాబు నంది వడ్డెమాన్ గ్రామం బిజినపల్లి. 4) సందీప్ ఏ బంటి శ్రీనివాసులు వ,, 31 కులం బీ ఉప్పర వృతి బీ డాక్యుమెంట్ రైటర్ %తీ/శీ% రామనగర్ వనపర్తి, 5) సుంకరి శేఖర్ %ూ/ూ% వెంకట స్వామి వ,, 33 కులం బీ మున్నూరు కాపు వృతి బీ కార్ డ్రైవర్ %తీ/శీ% అల్లిపూర్ గ్రామం బిజినపల్లి, 6) బుక్క కిషోర్ కుమార్ %ూ/ూ% సత్యనారాయణ వ,, 41 కులం బీ మున్నూరు కాపు వృతి బీ %ూ×జ% ఏజెంట్ %తీ/శీ% వెంకటాపురం గ్రామం శ్రీరంగాపూర్. వనపర్తి పట్టణం బందారు నగర్ కి చెందిన బందారు రాకేశ్ %ూ/ూ% కొండన్న వ,, 37 కులం బీ మున్నూరు కాపు వృతి పోలీస్ కానిస్టేబుల్ నివాసం: బందారు నగర్ వనపర్తి అను వ్యక్తి 2007 సంలో కానిస్టేబుల్‌గా సెలెక్ట్ అయి గోపాలపేటలో ఉద్యోగం చేసుకుంటూ రియల్ఎస్టేట్ వ్యాపారం మరియు ఇండ్లు కట్టి అమ్మడం చేసినాడు. దానిలో బాగంగా అధికంగా డబ్బులు సంపాదించాలనే అత్యాశతో బందారు రాకేశ్,పోతు హరీష్ కుమార్, తాళ్ళపల్లి మల్లేష్,జి, సందీప్,బుక్క కిషోర్ కుమార్, కలిసి కుట్రపూరితంగా నకిలీ పత్రాలు సృష్టించి ఒకే ఇంటిపై 4 లోన్‌లు తీసుకోవచ్చని తెలుసుకొని దానికోసం రాంనగర్‌కాలనీలో సుంకరి శేఖర్ పేరుపై కట్టిన ఇంటిని రాకేశ్ కొంటున్నట్లు ఒక రిజిస్ట్రేషన్ చేసి 3 నకిలీ అగ్రిమెంట్లు తాయారు చేసి వాటిని ఒకే సారి భద్రత మరియు %ూదీ ,ఞణఖీఙ,ఖఅ౦ ౫×జ% లలో ఒకే సారి హౌసింగ్ లోన్‌కి అప్లై చేసి భద్రత %ూచీఞ% ద్వార 26,80,000/- ,%ూదీ% బ్యాంకు ద్వార 20,00,000/- రూపాయలు %ఞణఖీఙ% బ్యాంకు ద్వార 25,00,000/- రూపాయలు ద్వార 17,50,000/- రూపాయలు మొత్తం ఒకే ఇంటి పై 89,30,000/- రూపాయలు మోసపూరితంగా బ్యాంక్‌లను మరియు భద్రత ఆఫీసర్‌ను మోసం చేసినారు. తన స్నేహితుడు అయిన తోళ్ళ శ్రీనివాసులు పేరు మిద కూడా సుంకరి శేఖర్‌తో కొన్నట్లు చేసి బ్యాంకు ద్వార 2800000/- లోన్‌తీసుకొని ఆలోన్ ఉండగానే ఆ ఇంటిని 2959000/- కి అమ్మి మరియు నకిలీ దాక్యుమెంట్ తాయారు చేసి అదే ఇంటిని బుక్క ప్రతాప్ కి 4000000/-కి అమ్మినాడు ఈ విదంగా ఈ ఇంటిపై మొత్తం 57,50,000/- రూపాయలు లోన్ తీసుకున్నాడు. చీూ% 45/2025 కేసు లో శివ శంకర్ నుండి స్వాతి పేరు మిద ఒక ఇంటి కొంటున్నట్లు %ూ×జ% లోన్ 3800000/- తీసుకొని అదే ఇంటిపై నకిలీ డాకుమెంట్స్ తయారు చేసి మళ్ళి అదే ఇంటిని అరుణ్ బాషకి అమ్మి దానిపై కూడా భద్రత 37,00,000/- రూపాయలు మొత్తం 75,00,000/- రూపాయలు మోసపూరితంగా తీసుకున్నాడు. ఈ విధంగా పలు బ్యాంక్ లలో ఒకే ఇంటి మీద 2 లేదా 3లోన్‌లు తీసి రియల్ ఎస్టేట్ వ్యాపారం చేసి మోసం బ్యాంకు లను మరియు భద్రత ఆఫీస్‌ను మోసం చేయడం జరిగింది.మొత్తం అమౌంట్ 2,61,89,000/- మోసపూరితంగా బ్యాంక్ లను మరియు భద్రత ఆఫీస్ ను మోసం చేసి ఆ డబ్బును తన స్వంత అవసరాలకి మరియు జల్సాలకి వాడుకున్నాడు. వనపర్తి డిఎస్పీ వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో వనపర్తి సిఐ, యం. కృష్ణయ్య, వనపర్తి పట్టణ ఎస్సై, హరి ప్రసాద్, సీసీఎస్ ఎస్సైలు, రామరాజు ,విజయ్ కుమార్, మరియు పోలీసు సిబ్బంది, ఏఎస్సై, రామకృష్ణ, హెడ్ కానిస్టేబుల్, నగేష్, కానిస్టేబుల్, పురెందర్ గౌడ్, ఈకేసు ఇన్వెస్టిగేషన్‌లో పాలు పంచుకున్నారు.

## ఘనంగా ఇందిరా మహిళ శక్తి సంబరాలు

(మొదటిపేజీ తరువాయి)

చేసి ఉపాధి కల్పిస్తున్నామని, అంతేగాక పెట్రోల్ బంకులు, సోలార్ విద్యుత్ ప్లాంట్లు, క్యాంటీన్లు ఏర్పాటు చేసి ఆదాయం కల్పించడం జరుగుతుంద న్నారు. జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మహిళల కోసం ప్రభుత్వం గద్వాల మండలానికి 1,587 కొత్త రేషన్ కార్డులు, 4877 మంది పేర్లను రేషన్ కార్డులలో కొత్తగా నమోదు చేసి అందించడం జరుగుతుందన్నారు. అంతే గాక మహిళా సంఘాలకు 50.61 లక్షల వడ్డీ లేని రుణాలను, 53 సంఘా లకు 7.87 కోట్ల బ్యాంకు లింకేజీ రుణాలను అందించడం జరుగుతుందని తెలిపారు. మహిళా సంఘాలలో కొత్తగా సభ్యులుగా చేరేందుకు తమ పేర్లు నమోదు చేసుకుంటే ప్రభుత్వం కల్పిస్తుంది సంక్షేమ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోండి అభివృద్ధి చెందాలని కోరారు. గద్వాల శాసనసభ్యులు మహిళా సంఘాల సభ్యులకు బ్యాంకు రుణాల చెక్కు, వడ్డీ లేని రుణాల చెక్కు, లబ్దిదారులకు కొత్త రేషన్ కార్డులను అందజేశారు. అదనపు కలెక్టర్లు లక్ష్మి నారాయణ, మార్కెట్ కమిటీ చైర్మన్ హనుమంతు, స్థానిక ప్రజాప్రతినిధులు, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారం : సిడిపిఓ భాగ్యమ్మ



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** తల్లిపాలే బిడ్డకు శ్రేయస్కారమని కల్వకుర్తి సిడిపిఓ భాగ్యమ్మ తెలిపారు. మంగళవారం కల్వకుర్తి పట్టణంలోని సుభాష్‌నగర్ కాలనీ అంగన్వాడీ కేంద్రంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో భాగంగా తల్లిపాల ప్రాముఖ్యతపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిడిపిఓ హాజరై మాట్లాడారు, పుట్టిన బిడ్డకు గంటలోపు ముర్రు పాలుపట్టించడం వలన రోగ నిరోధక శక్తి పెంపొందుతాయన్నారు, చిన్నారులకు తప్పనిసరిగా కనీసం ఆరు నెలలు తల్లిపాలు పట్టించాలన్నారు, గర్భిణీలు, బాలింతలు పౌష్టికాహారమైన గుడ్లు, ఆకుకూరలు, కూర కాయలు, పండ్లురోజు ఆహారంలో ఉండే విధంగా తీసుకోవాలని సూచించారు, ఈ కార్యక్రమంలో చిన్నారుల తల్లులు పిల్లలు, సిబ్బంది ఉన్నారు.

## ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి




**పాలమూరు మేజర్‌న్యూస్:** ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో పెండింగ్ సమస్యలు పరిష్కరించాలని, పిఆర్‌సి ప్రకటించాలని కోరుతూ మంగళవారం జిల్లా కేంద్రంలో చేపట్టిన ధర్నాలో టీఎస్ యుటిఎఫ్, డిటిఎఫ్,టీ పిటిఎఫ్ సంఘాల అధ్యక్షులు కే రవికుమార్, రవీందర్ గౌడ్, మహమూద్ మాట్లాడారు. పాఠశాలలు, ఉపాధ్యాయుల పలు సమస్యలు అపరిష్కృతంగానే ఉన్నాయని, మౌలిక వసతులు పట్ల ప్రభుత్వం తీవ్ర నిర్లక్ష్యం ప్రదర్శిస్తుందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలల పట్ల విశ్వాసం కలిగించలేకపోతున్నదని, ఉపాధ్యాయుల్లో అశాంతి అసంతృప్తి పెరుగుతున్నాయని, రాష్ట్ర ప్రభుత్వం ఏర్పడి 19 నెలలు గడిచిన పరిష్కారం నోచుకొనందున దశల వారి పోరాటాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించకపోతే ఆగస్టు 23వ తేదీన రాష్ట్రంలో మహా ధర్నా నిర్వహిస్తామన్నారు. టీఎస్ యుటిఎఫ్ రాష్ట్ర మాజీ కోశాధికారి ఎన్. కిష్టయ్య, డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు శ్రీశైలం, టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు నారాయణమ్మ, భాగస్వామ్య సంఘాల జిల్లా ప్రధాన కార్యదర్శులు యన్ వెంకటేష్, ప్రభాకర్, నవీన్, జలీల్ లుద్దీన్, ఆర్ నర్సింలు, పి ఉమాదేవి, వేణుగోపాల్, జయంతి, హేమంత్ శ్రీను, మన్యం, అజయ్, ఎస్.వెంకటయ్య, జయంతి శంకర్ నాయక్, రాధ పాల్గొన్నారు.

## పెన్షనర్ శత జన్మదినోత్సవంఉత్సవం




**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** నాగర్‌కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగుల ఆధ్వర్యంలో శిరసవాడ వాడ గ్రామస్తులైన గ్రామపంచాయతీ మొట్టమొదటి ఈవో గున్న రఘునందన్ రెడ్డి రిటైర్డ్ సానిటరీ ఇన్స్పెక్టర్ శతజన్మదినోత్సవం వేడుకలను మంగళవారం 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని ( జన్మదిన5. 8. 1926)వందో జన్మదిన సంవత్సరంలో అడిగిడుతున్నందున వారు వయసు రీత్యా 1. 5.1983న హైదరాబాదులో నాంపల్లిలో సానిటరీ ఇన్స్పెక్టర్‌గా రిటైర్ అయి 41 సంవత్సరాల నుండి నాగర్‌కర్నూల్ ఎస్‌టిఓ ద్వారా పెన్షన్ పొందుతూ పెన్షనర్‌గా 42వ సంవత్సరంలోకి మరియు వయసు రీత్యా 100వ సంవత్సరం లోపలికి అడుగుపెడుతున్నారు. నాగర్‌కర్నూల్ జిల్లా విశ్రాంత ఉద్యోగస్తుల సంఘం ఆధ్వర్యంలో వారి స్వగృహం హైదరాబాద్ లో సన్మానించి ఆశీర్వాదాలను తీసుకోవడం జరిగినది. ఈ సందర్భంగా రఘునందన్ రెడ్డి మాట్లాడుతూ మీ అందరి ఆధారాభిమానాలతో జీవించడం ఇంత సుదీర్ఘకాలం చక్కటి ఆయురారోగ్యాలతో జీవించడం భగవంతుని కృప మరి మీ అందరి ప్రేమాభిమానాలు కారణమని హర్షాతిరేకాలు తెలియపరిచినారు ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు జే. రామచంద్రారెడ్డి, ప్రధాన కార్యదర్శి శ్రీధర్, మండల శాఖ అధ్యక్షులు బుసిరెడ్డి సుధాకర్ రెడ్డి, శ్రీనివాసులు సంజీవ గౌడ్ పాండు పాండురంగయ్య సింహారెడ్డి జానకి రాములు కిషన్ రావు శివరాములు, వీరేశలింగం నారాయణరెడ్డి లు పాల్గొని రఘునందన్ రెడ్డి ని సన్మానించి ఆశీర్వాదాలు తీసుకోవడం జరిగినది, కార్యక్రమంలో రఘునందన్ రెడ్డి పెద్ద కుమారుడు రాజమోహన్ రెడ్డి మరియు చిన్న కుమారుడు జగదీశ్వర్రెడ్డిలు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో ప్రసవాల సంఖ్య పెంచే విధంగా చర్యలు తీసుకోవాలి

**- సీజన వ్యాధులు ప్రబలకుండా చర్యలు తీసుకోవాలి**

**- ఫర్టిలైజర్ షాపుల్లో ఎరువుల నిల్వ, ధరను సూచిక బోర్డుల్లో నమోదు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**





**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అన్ని మౌలిక సదుపాయాలతో పాటు తగిన వైద్య సిబ్బంది ఉన్నందున ప్రసవాల సంఖ్య పెంచే విధంగా అవగాహన కల్పించాలని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ఆదేశించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో సురక్షితమైన ప్రసవాలు చేస్తార న్న విషయాన్ని ప్రజలకు అవగాహన కల్పించి నమ్మకాన్ని పొందాలని సూ చించారు. మంగళవారం కలెక్టర్ పెద్దమందడి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్నీ సందర్శించారు. ఆసుపత్రిలో గర్భిణుల ఈ.డి.డి. రిజిస్టరు, ప్రసవాల నమోదు రిజిస్టరు, రక్తపరీక్షల రిజిస్టరును పరిశీలించారు. గత నెల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఎన్ని ప్రసవాలు జరిగాయి, ప్రైవేట్ ఆసుపత్రులలో ఎన్ని జరిగాయి అనే వివరాలు రిజిస్టరులో తనిఖీ చేశారు. జులై నెలలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కేవలం ఒకే ఒక డెలివరీ జరిగినట్లు తెలుసుకున్న కలెక్టర్ ప్రసవాల సంఖ్య పెంచాలని ఆదేశించారు. ఆరోగ్య కేంద్రంలో ఉన్న వసతులు, సిబ్బంది పై మహిళలకు అవగాహన కల్పించి వారి నమ్మకాన్ని పొందాలని సూచించారు.ఆసుపత్రికి వచ్చి రోగుల ఒ.పి రిజిస్టరు ను పరిశీలించారు. జ్వరం, దగ్గు, ఒళ్ళు నొప్పులతో వచ్చే రోగులకు రక్త పరీక్షలు తప్పకుండా నిర్వహించాలని సూచించారు. మండలంలో నమోదు అయిన డెంగ్యూ, మలేరియా కేసులపై ప్రతి శుక్రవారం డ్రైడే కార్యక్రమం పకడ్బందీగా నిర్వహించాలని, నిలువ నీరు ఉంచకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఎక్కడైనా డెంగ్యూ కేసులు నమోదు అయితే వెంటనే సోర్స్ గుర్తించి తొలగించాలని సూచించారు. చుట్టుపక్కల ఉన్న ఇళ్లలో రక్త నమూనాలు తీసుకొని పరీక్షలు చేయాలని సూచించారు. ప్రభుత్వ ఆసుపత్రికి జ్వరము, జలుబు, ఒళ్ళనొప్పులతో వచ్చే రోగులందరికీ రక్త పరీక్షలు నిర్వహించాలని సూచించారు. ఎవరికైన ర్యాట్ పరీక్షలో పాజిటివ్ వస్తె వెంటనే ఎలిజా పరీక్ష చేసేందుకు టి హబ్ కు పంపించాలని ఆదేశించారు. కుక్క కాటు, పాము కాటుకు సంబంధించిన మందులు నిల్వలు పెట్టుకోవాలని సూచించారు. ఎరువుల నిల్వ, ధర వివరాలను దుకాణం బయట సూచిక బోర్డు పై రాసి పెట్టాలి. ఏరకమైన ఎరువులు ఎంత మోతాదులో నిల్వలు ఉన్నాయి, వాటి ధర వివరాలను దుకాణం బయట సూచిక బోర్డుపై ఎప్పటికప్పుడు రాసి పెట్టాలని కలెక్టర్ ఆదేశించారు మంగళవారం పెద్దమందడి మండలంలోని హాకా ఫార్మర్స్ ఎరువుల దుకాణాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు. దుకాణంలో ఏ రకం ఎరువులు ఉన్నాయి? ఎంత నిల్వలు ఉన్నాయి, బోర్డుపై రాసిన నిల్వలు ఆన్లైన్‌లో నిక్షిప్తం అయిన నిల్వలను పరిశీలించారు. సూచిక బోర్డు పై నికర నిల్వలు రాసి పెట్టాలని, ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా అని దుకాణం యజమానిని ప్రశ్నించారు. మండలములో రైతులు సాగు చేస్తున్న పంటల వివరాలు అడిగి తెలుసున్నారు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డా శ్రీనివాసులు, పెద్దమందడి తహసీల్దార్ సరస్వతి, ప్రోగ్రాం ఆఫీసర్ డా.మంజుల, మెడికల్ ఆఫీసర్, ఇతర సిబ్బంది ఉన్నారు.

## లంకనం పరమ ఔషధం

**- ఉప్పుమానవ జీవితానికి ప్రమాదం**

**- ప్రముఖ యోగ గురువు శివానంద గురూజీ**



**నాగర్‌కర్నూల్, మేజర్‌న్యూస్:** ప్రతి ఒక్కరు నేడు అనేక సమస్యలతో సతమతమవుతున్న పరిస్థితులలో ఉపవాసాలు ఉండటం వల్ల పరమ ఔషధంగా మారి అనేక దీర్ఘకాలిక వ్యాధులను దూరం చేసుకోవడం జరుగుతుందని ప్రముఖ యోగా గురువు శివానంద గురూజీ తెలిపారు జిల్లా కేంద్రంలో నిర్వహిస్తున్న యోగ శిక్షణా కార్యక్రమాలను దిగ్విజయంగా కొనసాగిస్తూ అనేకమందికి యోగాసనాలు ప్రాణాయమాం సూర్య నమస్కారంతో పాటు మలబద్ధకాలను తగ్గించి సంపూర్ణ ఆరోగ్యంగా జీవించే విధంగా ఉండేందుకు చేపట్టవలసిన ఆసనాలను నేర్పించడం జరుగుతుందని ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపవాసాలు చేయడాని లంకనం అంటారని ఐదు రకాలుగా ఉపవాసం ఉండవచ్చని దీని ద్వారా మెదడు చురుకుగా పని చేయడంతో పాటు దీర్ఘకాలిక రోగాలను నయం చేసుకోవచ్చని వివరించారు. నేడు మానవ జీవితంలో భాగమైన ఉప్పు మనిషి జీవితాన్ని ప్రమాదంలోకి నెట్టే పరిస్థితుల్లో ఉందని ఎంత వీలు అయితే అంత ఉప్పుకు దూరంగా ఉండాలని ఆయన వివరించారు తేనే నీరు నిమ్మరసం సేవిస్తూ ఉపవాసం చేయడం ద్వారా అనేక రుగ్మతలను తొలగించుకోవచ్చని పండ్ల రసాలు మాత్రమే తీసుకొని ఉండే ఉపవాసం వల్ల మానవ శరీరంలో అనేక మార్పులు సంభవించడం తోపాటు ఆలోచన శక్తి పెరుగుతుందని వీటిని ప్రతి నెలలో మూడు నుండి ఏడు రోజులపాటు చేయవచ్చని తెలిపారు పండ్లను తీసుకొని అమృత ఆహారంతో చేపట్టే ఉపవాసం వల్ల శరీరంలో ఉండే అనేక వ్యాధులను దూరం చేసుకోవచ్చని బోధించారు. తన పరిధిలో 12 సంవత్సరాలలో అనేకమందికి శిక్షణలు ఇవ్వడం ద్వారా రోగాలను నయం చేయడం జరిగిందని తెలిపారు.

## రాష్ట్రసమస్యల సాధనకోసం పోరాటాలే శరణ్యం..!

**- టిఎస్‌యుటిఎఫ్ రాష్ట్ర కారదర్శి ఎస్ వరప్రసాద్ గౌడ్**




**వనపర్తి ప్రతినిధి మేజర్‌న్యూస్:** యుఎస్ పిసినాయకులు ఉపాధ్యాయ సమస్యల సాధనకోసం పోరాటాలే శరణ్యమని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సంఘం నాయకులు పిలుపునిచ్చారు. మంగళవారం యుఎస్ పిసి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు వనపర్తి జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా జరిగింది.ఈ సంధర్భంగా టిఎస్ యుటిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి ఎస్. రవి ప్రసాద్ గౌడ్,డిటిఎఫ్ రాష్ట్ర కౌన్సిలర్ కే.ఏసోఫ్ , స్టీరింగ్ కమిటీ నాయకులు డి.కృష్ణయ్య, బి.శ్రీనివాసులు ,కొంకల వెంకట్ నారాయణ,కే.వీరన్న మాట్లాడుతు ఉద్యోగ ఉపాధ్యాయులకు రావలసిన అయిదు డిఎలు, పిఆర్‌సి వెంటనే ప్రకటించాలని డిమాండ్ చేశారు. ఈ కుబేరులో సంవత్సరాలుగా పెండింగ్లో ఉన్న జిపిఎఫ్, పార్టుఫైనల్,టిఎస్‌జిఎల్ఐ, మెడికల్ బిల్లులను విడుదల చేయాలని కోరారు. జీ వో 25 సవరణ చేయాలని, యుపిఎస్, ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయ పోస్టుల కుదింపును రద్దు చేయాలని, సిపిఎస్స రద్దు చేసి ఓపిఎస్ ను అమలు చేయాలని, 2008 డీఎస్సీ ఉపాధ్యాయులకు 12 నెలల వేతనం ఇవ్వాలని, కేజీబీవీలకు కనీసవేతనం చెల్లించాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. విద్యారంగ పరిరక్షణ కోసం, ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవాలని, మౌలిక వసతులు కల్పించి పాఠశాల బలోపేతానికి ప్రభుత్వం ముందుకు రావాలని వారు పిలుపునిచ్చారు. ఈధర్నా కార్యక్రమంలో యుఎస్ పి సి నాయకులో కే జ్యోతి, మద్దిలేటి, హమీద్, శివారెడ్డి, రాజారాం ప్రకాష్, జి రంగస్వామి, అగ్గి రాముడు,బి వెంకటేష్, శ్రీనివాస్ గౌడ్, తిమ్మప్ప,ఐ. నారాయణ, అయోధ్య రాముడు, చిరంజీవి, మురళి, కౌసల్య, రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు ఆర్ రామన్ గౌడు అగ్గిరాముడు భద్రాసేనయ్య తదితరులు పాల్గొన్నారు. కాగా ర్యాలీగా వెళ్లి 31 సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అడిషనల్ కలెక్టర్ కిమ్యానాయక్ కు, డిఇఓ అబ్దుల్ ఘనికి అందజేశారు.

సూర్య
www.suryaa.com
బుధవారం
6 ఆగష్టు 2025

## ప్రజల వినతులపై ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలి : జిటీ శ్యామ్



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** వనపర్తి జిల్లా కేంద్రంలో అంతర్జాతీయ మానవ హక్కుల ఆర్గనైజేషన్ కమిటీ ప్రతినిధులు జిల్లా కలెక్టర్ కార్యాలయాన్ని సందర్శించారు. ఈ సందర్భంగా, గత కొద్ది రోజులుగా ప్రజలు వివిధ శాఖలకు సమర్పించిన దరఖాస్తులపై అధికార యంత్రాంగం తీసుకున్న చర్యలపై సమాచారం తెలుసుకునే నిమిత్తం కమిటీ సభ్యులు అధికారులను వివరణ కోరారు. కమిటీ సభ్యులు ప్రత్యేకంగా జిల్లా విద్యాధికారి కార్యాలయం (%ణజుూ%), దళిత అభివృద్ధి శాఖ కార్యాలయం, మరియు జిల్లా కార్మిక శాఖ కార్యాలయం (%ఖుఎశీతీ ాటటఱఎవ%)లను సందర్శించి, తీసుకున్న చర్యలపైవివరణ కోరారు.ప్రజల వినతుల పరిష్కారాల్లో పారదర్శకత, సమర్థత ఉండాలని పేర్కొన్నారు. ఈ సందర్భంగా కమిటీ ఒక ప్రకటనలో, "ప్రజలు ప్రభుత్వాన్ని ఆశ్రయించిన ప్రతి దరఖాస్తును సమర్థంగా పరిష్కరించబడాలని, నిర్లక్ష్యానికి తావు లేకుండా చూడాలని కోరింది. మానవ హక్కుల ఆర్గనైజేషన్ చెందిన రాష్ట్ర కార్యదర్శి జిటి. శ్యామ్, వనపర్తి జిల్లా అధ్యక్షులు సి. విశ్వం బాబు. జిల్లా ఉపాధ్యక్షులు గద్వాల ఆంజనేయులు. జిల్లా జనరల్ సెక్రెటరీ గోర్ల శైలన్ కుమార్. జాయింట్ సెక్రెటరీలు విగ్నేశ్వర చారి. మందడి శ్రీరామ్. ప్రచార కార్యదర్శి గంధం శివకుమార్ పాల్గొన్నారు.

## అనారోగ్యంతో మరణించిన పోలీసు కుటుంబానికి కార్పస్ ఫండ్, విడో పెన్షన్ చెక్‌లను అందజేసిన జిల్లా ఎస్పీ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** అనారోగ్యం కారణంగా మరణించిన పోలీస్ అధికారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ టి.శ్రీనివాస రావు, ఐపీఎస్ కార్పస్ ఫండ్, విడోపెన్షన్‌చెక్‌లను అందజేశారు. సాయుధదళ పోలీస్ కార్యాలయంలో ఏఆర్‌పీసిగా విధులు నిర్వహిస్తున్న యువ్ శ్రీనివాసులు 2020 సంవత్సరం ఆగష్టు నెలలో కోవిడ్ కారణంగా మరణించగా వారి కుటుంబ సభ్యులకు జిల్లా ఎస్పీ కార్పస్ ఫండ్ క్రింద 49800 రూపాయాల చెక్‌ను, విడో పెన్షన్ క్రింద 10,000 రూపాయల చెక్ లను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ వారి కుటుంబ స్థితి గతులను, వారి పిల్లల విద్యా అభ్యసన వివరాలను తెలుసుకొని మాట్లాడుతూ విధినిర్వహణలో మరణించిన పోలీస్ కుటుంబాలకు అన్ని వేళలా అండగా ఉంటూ వారి సంక్షేమానికి కృషి చేస్తామని అన్నారు. వారి కుటుంబానికి రావాల్సిన మిగిలిన బెనిఫిట్స్ అన్ని కూడా త్వరగా వచ్చేందుకు కృషి చేయాలని కార్యాలయ ఏఓని ఆదేశించారు. ఈ కార్యక్రమములో కార్యాలయ ఏ. ఓ సతీష్, సూపరింటెండెంట్ నాగమణి, శ్రీనివాస్ భార్య స్వాతి పాల్గొన్నారు.

## ఎస్ఎస్సి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేసిన హెల్పింగ్ హాండ్స్ సుచంద స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రత్న సింహారెడ్డి



**ధరూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఉప్పేరులో హెల్పింగ్ హాండ్స్



సుచంద స్వచ్ఛంద సంస్థ చైర్మన్ రత్నసింహారెడ్డి పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు లాంగ్వేజెస్‌కు సంబంధించిన స్టడీ మెటీరియల్ ఇవ్వడం జరిగింది విద్యార్థిని విద్యార్థుల బీద పరిస్థితిని అర్థం చేసుకొని విద్యార్థులకు ఉపయుక్త కరమైన స్టడీ మెటీరియల్ లో అందించడం చాలా గొప్ప విషయమని పాఠశాల ప్రధానోపాధ్యాయులు డి.గౌరీ శంకర్ తెలిపారు. విద్యార్థులు ఏ రంగంలో అయినా ముందుకు వెళ్లాలనుకుంటే అది విద్య వల్లనే సాధ్యం అవుతుందని విద్యనేర్చినవారు ఎక్కడికెళ్ళినా రాణిస్తారని సోషల్ ఉపాధ్యాయులు ఎస్. ప్రతాప్ తెలిపారు. పాఠశాలలో తెలుగు హిందీ ఇంగ్లీష్ భాషలు బోధిస్తున్న ఉపాధ్యాయులు రాజేందర్,జగదీశ్వర చారి, స్వప్న, శ్రీకాంత్ రెడ్డి హెల్పింగ్ హాండ్స్ సంస్థ వారు ఇచ్చిన స్టడీ మెటీరియల్ మాత్రమే చదివినా కూడా 100% ఉత్తీర్ణత సాధిస్తారని అన్నారు. విద్యార్థులను మోటివేట్ చేసే ఇలాంటి కార్యక్రమాలు వారి భవిష్యత్తులో చాలా ఉపయోగం అవుతాయని సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయని రాజ్యలక్ష్మి అన్నారు.

## పుస్తకాలతో పాటు క్రీడల్లో రాణిస్తూ ప్రగతి పతం వైపు గ్రామీణ పాఠశాలల విద్యార్థులు అడుగులు

- పిడి సుబ్రహ్మణ్యం ప్రోత్సహంతో క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులు
- విద్యార్థులకు అన్ని తానై వెన్నంటి నడుస్తున్న ఎంఈఓ శ్రీనివాసరెడ్డి
- అథ్లెటిక్ ట్రాక్ నిర్మాణం కోసం దాతలు ముందుకు రావాలి : ఎంఈఓ


పిడి బాలసుబ్రహ్మణ్యం


టి శేఖర్ రాష్ట్ర స్థాయికి ఎంపికైన విద్యార్థి


మండల ఎంఈఓ శ్రీనివాసరెడ్డి

**పెద్దకొత్తపల్లి. మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు చదువుతోపాటు, జావలిన్ త్రో, 100 మీటర్ల పరుగు, లాంగ్ జంప్, కబడ్డీ, ఖోఖో విభాగాల్లో బాలురు క్రీడల్లో రాణిస్తూ మండల విద్యార్థులకు ఆదర్శంగా నిలుస్తున్నారు. పాఠశాల మొత్తంలో 420 మంది విద్యార్థులు చదువుతుండగా, ఇప్పటివరకు 12 మంది విద్యార్థులు జిల్లా స్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొని పథకాలు సాధించారు. గ్రామీణ ప్రాంతా ల్లో ఉన్న వసతులను సద్వినియోగం చేసుకొని క్రీడల్లో రాణించడం శుభపరిణామం అని మండల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. క్రీడల్లో రాణిస్తున్న విద్యార్థులను చూసి తల్లిదండ్రులు తమ సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. భవిష్యత్తులో ప్రతి తరగతి నుండి విద్యార్థులు క్రీడల్లో అధిక సంఖ్యలో పాల్గొనేటట్లు ప్రోత్సహించాలని విద్యార్థులు తల్లిదండ్రులు, మండల ప్రజలు కోరుతున్నారు. ఎంఈఓ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ ఇప్పటి తరానికి చదువుతో పాటు ఆరోగ్యం క్రీడా నైపుణ్యం ఎంతో అవసరం అనే అంశాన్ని విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, విద్యార్థులు ఆటల పట్ల ఆసక్తిగా పాల్గొనేటట్లు మేము అన్ని రకాల వసతులు కల్పిస్తున్నాం. ఫిజికల్ డైరెక్టర్ బాలసుబ్రహ్మణ్యం మాట్లాడుతూ ప్రతి విద్యార్థిలోని ఏదో ఒక క్రీడా నైపుణ్యం ఉంటుంది. అది బయటపడే విధంగా మేము శిక్షణ ఇస్తూ మా బాధ్యతగా భావించి ప్రతిరోజు సాయంత్రం ప్రాక్టీస్ నిర్వహిస్తున్నాం. రాష్ట్రసాయి పోటీలు, జిల్లా స్థాయి పోటీలలో విద్యార్థులు పాల్గొనేటట్లు తల్లిదండ్రులకు అవగాహన కల్పిస్తున్నాం. విద్యార్థులు క్రీడల్లో రాణించినప్పుడు కలిగే ఆనందంతో తృప్తిగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్న. టి శేఖర్ పదవ తరగతి విద్యార్థి మాట్లాడుతూ జిల్లాస్థాయి జావలిన్ త్రో పోటీల్లో రాష్ట్రస్థాయికి ఎంపిక అవడం ఆనందంగా ఉంది. ఈ విజయం పాఠశాల పీడీ బాలసుబ్రమణ్యం ప్రోత్సాహంతో సహకారం అయిందన్నారు. భవిష్యత్తులో దేశం తరపున ఆడాలని లక్ష్యాన్ని ఏర్పాటు చేసుకున్నానని తెలిపారు. నన్ను ప్రోత్సహిస్తున్న టీచర్లు, తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలిపారు.

## మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలి

- ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని తనిఖీ చేసిన తాసిల్దార్ బి.నరేందర్



**ధరూర్ మేజర్ న్యూస్:** మండల కేంద్రంలోని ప్రభుత్వ బిసి బాలుర వసతి గృహాన్ని కలెక్టర్ బి.యం.సంతోష్ ఆదేశాల మేరకు ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎమ్మార్వో విద్యార్థుల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని మెనూ ప్రకారం పోషకాహారాన్ని అందించాలని తాసిల్దార్ అధికారుల ను ఆదేశించారు. ఈ సందర్భంగా వసతి గృహంలో స్టోర్ రూమ్, వంట గదిని, నిల్వ ఉంచిన సన్న బియ్యం, నిత్యావసర సరుకుల నాణ్యతను తనిఖీ చేశారు. విద్యార్థులకు అందిస్తున్న భోజనం మెనూ బోర్డు ప్రకారం ఉందా అనే విషయాన్ని గమనించడంతో పాటు,ఆహార పదార్థాలు శుభ్రంగా నిల్వ ఉంచడంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించరా దన్నారు. విద్యార్థుల భోజనం కామన్ డైట్ ప్లాన్ మెనూ ప్రకారం ఉండాలని ఆదేశించారు. విద్యార్థులకు అందించే ఆహారం, స్వచ్ఛత విషయంలో అత్యంత జాగ్రత్తలు పాటించాల్సిన అవసరం ఉందని, విద్యార్థులకు ఆరోగ్యకరమైన వాతావరణంలో భోజనం అందించాలన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పర్యవేక్షణ జరగాలని, అంకితభావంతో విధులు నిర్వర్తించాలని సూచించారు. వసతి గృహంలో పర్యవేక్షణ అధికారి ఎల్లవేళలా అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. విద్యార్థులతో మాట్లాడారు. మీరు చాలా దూర ప్రాంతాల నుండి ఇక్కడికి వచ్చి చదువుతున్నారని, మీ ఉజ్వల భవిష్యత్తు కోసం ప్రభుత్వము అన్ని విధాలుగా వసతి, విద్య, ఆహారం, తదితర సౌకర్యాలను కల్పిస్తోందని, ప్రభుత్వం అందిస్తున్న సదుపాయాలను సరైన విధంగా వినియోగించుకొని కష్టపడి చదువుకోని ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. స్వయంగా విద్యార్థుల హాజరును పరిశీలించి,విద్యార్థుల హాజరు శాతం వంద శాతం ఉండేలా చూడాలని స్పష్టంగా సూచించారు. సక్రమంగా హాజరు కాని వారినీ తొలగించి వారి స్థానంలో కొత్త వారిని చేర్చుకోవాలని సూచించారు. తనిఖీలో భాగంగా విద్యార్థులతో కలిసి భోజనం చేసిన తాసిల్దార్ వంట చేసే వారికి సూచనలు తెలియజేశారు. హాస్టల్‌వార్డెన్ నర్సింలు విద్యార్థులు పాల్గొన్నారు.

## పుట్టిన బిడ్డకు తల్లి పాలే శ్రీరామరక్ష

- మద్దిగట్ల గ్రామంలో ఘనంగా తల్లిపాల వార్షికోత్సవాలు



**పెద్దమందడి మేజర్‌న్యూస్:** పెద్దమందడి మండలంలోని మద్దిగట్ల అంగన్వాడి కేంద్రాల్లో అంగన్వాడి టీచర్ల ఆధ్వర్యంలో తల్లి పాల వార్షికోత్సవాలు ఘనంగా నిర్వహించారు. తల్లి పాల సంస్కృతినీ రక్షించుకుందాం వీటి పై మనందరి బాధ్యత అనే నినాదంతో గర్భిణీ స్త్రీలకు,బాలింతలకు తల్లిపాల విశిష్టత గురించి అవగాహన కల్పించారు. పుట్టిన బిడ్డకు వెంటేనే ముర్రపాలు పట్టించాలని,తద్వారా శిశువు ఆరోగ్యంగా ఎదుగుతారని అవగాహన కల్పించారు.తొలి గంటలోనే బిడ్డకు ఇచ్చే పాలు టీకాలతో సమానమని అన్నారు. బిడ్డకు ఆరు నెలల వరకు తల్లి పాలు మాత్రమే ఇవ్వాలని,ఆ తర్వాత అదనపు ఆహారం ఇస్తూ రెండు సంవత్సరాల వరకు తల్లి పాలు అందించవచ్చని వారు అన్నారు.డబ్బా పాలు వద్దు - తల్లి పాలే ముద్దు అనే నినాదంతో రాష్ట్ర ఆరోగ్య శాఖ ప్రతి సం.ఆగస్టు నుండి 7 వరకు తల్లి పాల వార్షికోత్సవాలు నిర్వహిస్తుందన్నారు. అనంతరం చిన్న పిల్లలకు బరువు ఎత్తు కొలతలు వేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి సురేష్ రెడ్డి,అంగన్వాడి ఉపాధ్యాయురాలు కే.చెన్నమ్మ, బాలమన్నెమ్మ, పాఠశాల ప్రధానోపాధ్యాయులు శివరాజు, అంగన్వాడి ఆయాలు బి.శైలజ, సరోజ ఆశ కార్యకర్తలు కళావతి,పద్మ, అరుణ్ జ్యోతి, గర్భిణీ స్త్రీలు,బాలింతలు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## 25, 26తేదీల్లో అఖిల భారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర మహాసభలు

- ఇల్లందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య




**పాలమూరు మేజర్‌న్యూస్:** ఈనెల 25, 26 తేదీల్లో అఖిల భారత ఐక్య రైతుసంఘం రాష్ట్ర మహాసభలు మహబూబ్‌నగర్‌లో నిర్వహించనున్నామని ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని టీఎన్‌జిఓ భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం రైతులకు సరిపడినంత ఎరువులు అందించడం లేదన్నారు. డీఏపీ, యూరియా కొరతతో రైతులు ఇబ్బంది పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. మార్కెట్లో విరివిగా ఉందని ప్రచారం చేస్తూ రైతుకు రెండు బస్తాలు మాత్రమే యూరియా సరఫరా చేయడం సరైనది కాదన్నారు. కేంద్ర ప్రభుత్వం బాధ్యతతో ఆయా రాష్ట్రాలకు అవసరాలరీత్యా అవసరమైనంత యూరియాను సరఫరా చేయాలని, మార్కెట్లో విత్తనాల కొరత లేకుండా చూడాలని, కల్తీ విత్తనాలు అరికట్టాలని, ప్రభుత్వ అధికారులు క్షేత్రస్థాయి పరిశీలించి రైతుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం కింద భూములు కోల్పోయిన రైతులకు పరిహారం వెంటనే ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి వ్యవసాయానికి నీటిని అందించేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు పంటల బీమా, ప్రకృతి వైపరీత్యాలు ఏర్పడిన పరిహారాన్ని చెల్లించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమవుతున్నాయని, కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపట్ల ఉద్యమించాలని రైతులను కోరారు. సమావేశంలో అఖిలభారత ఐక్య రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వి. ప్రభాకర్, నాయకులు యం.కృష్ణ,అఖిల భారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు హన్మేష్, టియుసిఐ రాష్ట్ర ఉపాధ్యక్షులు రాంచందర్, నాయకులు వెంకటేష్, పెద్దింటి రామకృష్ణ, సాంబశివుడు,మన్యం,సీతారాం, బాలస్వామి, బాలు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాల ద్వారా పిల్లలకు పౌష్టికాహారం అందించాలి

### - జిల్లా కలెక్టర్ బి.యం.సంతోష్



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని గంజి పేట అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ అంగన్వాడీ సెంటర్‌లో ఉన్న పిల్లలు, తల్లులు, బాలింతలకు అందుతున్న అంగన్వాడీ సేవల గురించి సిబ్బందిని అడిగి వివరాలు తెలుసుకున్నారు. బాలలకు మంచి విద్యాను అందించి వారి పునాదులు మరింత బలోపేతం చేయాలని అన్నారు. కేంద్రంలో చిన్నారుల బరువు, ఎత్తులను పరిశీలించి, తక్కువగా ఉన్న పిల్లలపై ప్రత్యేక దృష్టి సాధించాలని సూచించారు.డేటా నమోదు కోసం ఉపయోగిస్తున్న మొబైల్ యాప్‌ను తనిఖీ చేసి,సమాచారం నిబంధనల ప్రకారం నమోదు చేయాలని అంగన్వాడీ టీచర్‌ను ఆదేశించారు.పోషన్ ట్రాకర్,ఎన్‌హెచ్‌టీఎస్ యాప్‌లలో సమాచారం ఎప్పటికప్పుడు అప్‌డేట్ చేయాలని గర్భిణీల ఆరోగ్యంపై పర్యవేక్షణ కొనసాగిస్తూ వారికి అవసరమైన పోషకాహారంపై అవగాహన కల్పించాలన్నారు. అంగన్వాడీ కేంద్రాల్లో పిల్లలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని, మంచి ఆహారం, పరిశుభ్రత,అవసరమైన సదుపాయాలు కల్పిస్తూ కేంద్రాన్ని సక్రమంగా నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో అంగన్ వాడి టీచర్లు రజియా,లక్ష్మి, నర్సింహ పాల్గొన్నారు.

## ప్రగతి నిర్మాణ పనులను పర్యవేక్షించిన జిల్లా కలెక్టర్



**మక్తల్ మేజర్‌న్యూస్:** పట్టణ కేంద్రంలో కొనసాగుతున్న ప్రగతి నిర్మాణ పనులను మంగళవారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పర్యవేక్షిం చారు. మక్తల్ సమీపంలో 916/2, 917/2 సర్వే నంబర్ లోని పదెకరాల ప్రభుత్వ స్థలంలో రూ. 34 కోట్ల వ్యయంతో చేపట్టిన 150 పడకల ప్రభుత్వ ఆస్పత్రి నిర్మాణ పనులను ఆమె పరిశీలించారు. నిర్మాణ పనులు పిల్లర్ల దశలోనే ఉన్నాయని, పనుల్లో వేగం పెంచాలని ఆమె సూచించారు. మైల్డ్ స్టోన్ ప్రకారం నిర్మాణ పనులు త్వరగా జరగాలని ఆదేశించారు. ఆస్పత్రి భవన నిర్మాణ నమూనా ప్లాన్ ను ఆమె పరిశీలించారు. ట్రైనీ కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీఎంఎస్ఐడీసీ ఈ ఈ వేణుగోపాల్, డీ.ఈ. కృష్ణ మూర్తి, ఏ.ఈ. సాయి మురారి, మక్తల్, కృష్ణా తహసిలార్లు సతీష్ కుమార్, శ్రీనివాస్, ఎంపీడీఓ రమేష్ కుమార్, రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## మండలాలలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై బైక్ ర్యాలీ

### - బిజెపి జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** పట్టణంలోని డీకే బంగ్లాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జిల్లా అధ్యక్షుడు రామాంజనేయులు మాట్లాడుతూ ఈ నెల 6,7 ,8 తేదీలలో ప్రతి మండలాలలో ఉన్నటువంటి ప్రధాన సమస్యలపై బైక్ ర్యాలీ చేపట్టి మండలంలోని స్థానిక ప్రధాన సమస్యలపై అధికారులకు వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు. ఆగస్టు 9, 10 తేదీలలో ప్రవాస్ యోజన కార్యక్ర మంలో భాగంగా బిజెపి పార్టీ అన్ని మోర్చాలు 24 గంటలు ఒక మండలం లో ఉండి స్థానిక సమస్యలు పై అక్కడ ఉన్న విద్యావంతులతో చర్చించి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. రాష్ట్రంలో త్వరలో జగనన్న స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపి పార్టీ ఎక్కువ స్థానాలలో విజయకే తనం ఎగరవేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి ,జిల్లా ప్రధాన కార్యదర్శి రవి కుమార్ ఎక్బోటే,బిజెపి రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ బండల వెంకట రాములు,ఉపాధ్యక్షుడు కేకే. రెడ్డి, బలగెర శివారెడ్డి,పట్టణ అధ్యక్షురాలు రజక జయశ్రీ , ఓబీసీ మోర్చ అధ్యక్షుడు దేవదాస్, మండల అధ్యక్షులు తిరుపతి రెడ్డి, శ్రీపాద రెడ్డి, శ్రీనివాసులు ,బిజెపి నాయకులు మోహన్ రెడ్డి, సంజీవ్ రెడ్డి లక్ష్మన్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి

### - ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్



**గద్వాల టౌన్ మేజర్ న్యూస్:** ప్రభుత్వ జూనియర్ కళాశాల మల్దకల్ ను తెలంగాణ రాష్ట్ర ఇంటర్మీడియట్ విద్య డిప్యూటీ సెక్రటరీ విశ్వేశ్వర్, జిల్లా ఇంటర్మీడియట్ విద్య నోడల్ అధికారి ఎం. హృదయరాజు తో కలిసి ఆకస్మికంగా తనిఖీలు నిర్వహించారు. కళాశాలలో అడ్మిషన్లు మరియు అధ్యాపకుల హాజరు మరియు విద్యార్థుల హాజరు శాతాలను మరియు పలు రికార్డులను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ కళాశాలల్లో అడ్మిషన్లు పెంచడానికి గత కొన్ని సంవత్సరాల నుండి డ్రాప్ అవుట్ అయిన విద్యార్థులపై మరియు ఇతర కళాశాలలో చేరి అక్కడ వసతులు పడక తిరిగి వస్తున్న విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ తీసుకొని వారిని కళాశాలలో చేరే విధంగా చూడాలన్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మరియు అధ్యాపకులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఇంటర్మీడియట్ విద్య బలోపేతం కోసం డైరెక్టర్ ఇంటర్మీడియట్ విద్య కృష్ణ ఆదిత్య ఆదేశాలు అందరూ పాటించాలన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు అభివృద్ధి కోసం ఇటీవల విడుదల చేసిన నిధులను సక్రమంగా వినియోగించాలని సూచించారు. మరియు విద్యార్థుల ఆపార్ కార్డులను అప్డేట్ చేయించాలని అదేవిధంగా విద్యార్థులకు స్కాలర్షిప్లు అందరూ అప్లై చేసే విధంగా చూడాలని మరియు కళాశాల స్టాఫ్ వివరాలను వెబ్సైట్లో తప్పులు లేకుండా పంపించాలని సూచించారు. అదేవిధంగా ఇంకా కళాశాల అభివృద్ధి కొరకు అవసరమైన నిధులు రాబట్టడం కోసం మరియు ల్యాబ్ సౌకర్యాల కోసం అవసరమైన నిధుల కోసం రిక్వైర్మెంట్ వెంటనే కమిషనర్ గారికి పంపవలసిందిగా కోరడం జరిగింది. అదేవిధంగా డైరెక్టర్ ప్రవేశపెట్టిన ఫిజిక్స్ వాలా మరియు ఖాన్ అకాడమీ ఆన్లైన్ తరగతులను విద్యార్థులలో ఎంసెట్ మరియు నీట్ తరగతులకు ఉపయోగపడే విధంగా ఉపయోగించాలని సూచించారు. విద్యార్థుల హాజరు శాతాన్ని పెంచడం కోసం విద్యార్థులు తల్లిదండ్రులతో సమావేశాలు నిర్వహించాలని కోరారు. ఈ సమావేశంలో ప్రిన్సిపల్ జి.కృష్ణ మరియు అధ్యాపకులు నరసింహులు రామాంజనేయులు గౌడ్, గోవర్ధన్ శెట్టి మాధురి రాఘవేందర్, నీలవేణి, సుధాకర్, శ్రీకాంత్, బాలకృష్ణ మరియు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రాంతీయ ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్‌ను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా ఎస్పీ





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** నేర పరిశోధనలో కీలకంగా ఉపయోగపడే ఫోరెన్సిక్ సైన్స్ లాబొరేటరీ మొబైల్ ల్యాబ్ వ్యాన్‌ను ఎస్పీ టి శ్రీనివాసరావు ఐపీఎస్ జెండా ఊపి ప్రారంభించారు. ఈసందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి తక్షణమే పరీక్షలు నిర్వహించేందుకు వీలుగా ఈ వాహనం పూర్తి సదుపాయాలతో కూడిన మొబైల్ ల్యాబ్ గా పనిచేస్తుందని అన్నారు. నేరం జరిగిన ప్రదేశానికి వెళ్లి, ఆయా ప్రదేశంలో లభించిన అన్ని రకాల సాక్ష్యాలను (ఫింగర్‌ప్రింట్స్, రక్తపు నమూనాలు, ఇతర ఆధారాలు) సేకరించి, ప్రాథమిక విశ్లేషణలు చేసే ఈ వాహనం నేర పరిశోధనలో చాలా ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో సాయుధ దళ డిఎస్పీ నరేందర్ రావు,ఎస్.బి ఇన్స్పెక్టర్ నాగేశ్వర్ రెడ్డి, ఆర్.ఐ. వెంకటేష్, క్లూస్ టీం ఇంచార్జి ఎస్సై లు సుకుర్, స్వాతి ,మరియు క్లూస్ టీం సిబ్బంది పరమేష్, దాకూద్ పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కోసం డిమాండ్ : నెరవేరని ఎన్నికల హామీ





**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** ఊట్కూర్ మండల పరిధిలోని బిజ్వార్, మల్లేపల్లి, చిన్నపోర్ల, గ్రామాల్లోని గ్రామపంచాయతీ కార్యదర్శులకు మంగళవారం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు ఈ డిమాండ్లకు సంబంధించి వినతి పత్రాలు సమర్పించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం మండల ప్రధాన కార్యదర్శి మల్లేష్, జిల్లా నాయకులు కనకరాయుడు, మాట్లాడుతూ వ్యవసాయ కూలీలందరికీ ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద వాగ్దానం చేసిన 12 వేల రూపాయలు ఇవ్వాలని అఖిలభారత కిసాన్ మజ్దూర్ సంఘం డిమాండ్ చేస్తున్నారు. తెలంగాణ ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీ ఇచ్చినప్పటికీ అధికారం చేపట్టి 18 నెలలు దాటిన నేటికీ ఈ ఆర్థిక సాయం అందించలేదన్నారు. వ్యవసాయ కార్మికులకు జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పని నిబంధనలను వర్తింపజేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గోవర్ధన్ రెడ్డి, డి నరసింహ, వెంకటేష్, బాలప్ప, వ్యవసాయ కూలీలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్థిక సాయం అందించిన ఆస్పత్రి సిబ్బంది

### - డాక్టర్ ప్రతిభ, భారతి డాక్టర్ చందన



**నారాయణ పేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** నారాయణపేట మండలం కోటకొండ గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో సీపర్ గా పని చేస్తున్న చిట్టెమ్మ భర్త నర్సింలు అకాల మరణం తో ఇబ్బంది పడుతున్న విషయాన్ని గ్రహించినా కోటకొండ ప్రాథమిక ఆరోగ్య సిబ్బంది డాక్టర్ ప్రతిభా భారతి. డాక్టర్ చందన తోటి సిబ్బంది తమకు తోచిన సహాయాన్ని 15000 రూపాయలతో అందించి మీకు అండగా ఉంటామని భరోసాన్ని కల్పించారు. ఎన్నో సంవత్సరాలుగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో స్వీపర్ గా పని చేస్తూ ఇంటి కుటుంబ సభ్యురాలుగా కలిసిపోయిందని అలాంటి తన చిట్టెమ్మ భర్త నర్సింలు అనారోగ్యంతో అకాల మరణంతో ఇబ్బంది పడుతుంటే తమకు తోచినంత సహాయాన్ని అని అందించడం జరిగిందన్నారు చిట్టెమ్మ అంటే తమ కుటుంబ సభ్యురాలిగా భావిస్తున్నామని అన్నారు. సూపర్వైజర్స్‌ఫార్మసిస్ట్ లాబ్ టెక్నీషియన్ ఆశ వర్కర్లు పాల్గొన్నారు.

## డే కేర్ సెంటర్ ఏర్పాటు పై కలెక్టర్ సమీక్ష



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్‌న్యూస్:** రాష్ట్ర ప్రభుత్వం జిల్లా కేంద్రాలలో నూతనంగా ప్రవేశపెడుతున్న వయోవృద్ధుల డే కేర్ సెంటర్ ఏర్పాటు కోసం నారాయణపేట జిల్లాకేంద్రంలో అనువైన భవనాన్ని గుర్తించాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు. నూతన డే కేర్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు స్వచ్ఛంద సంస్థల నుంచి దరఖాస్తులు కోరగా కేవలం ఒక దరఖాస్తు మాత్రమే రావడంతో మంగళ వారం సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులతో కలెక్టర్ తన ఛాంబర్ లో డే కేర్ సెంటర్ ఏర్పాటు అంశంపై చర్చించారు. వారం రోజులలో డే కేర్ సెంటర్ కోసం ఏదైనా ప్రభుత్వ భవనాన్ని చూడాలని కలెక్టర్ కమిటీ సభ్యులకు సూచించారు. ఈ సమీక్షలో స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ సంచిత్ గంగ్వర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ జయ చంద్రమోహన్, సీనియర్ సిటిజన్ కమిటీ సభ్యులు కే.సుదర్శన్ రెడ్డి, ఎఫ్.ఆర్.ఓ సాయి పాల్గొన్నారు.

## వనపర్తి జిల్లా హాస్టల్ స్థితులు మరియు సమస్యలపై జిల్లా కలెక్టర్‌కి లేక



**వనపర్తి టౌన్ మేజర్ న్యూస్ :** మంగళవారం రోజు అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ వనపర్తి శాఖ ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ ముందు వనపర్తి జిల్లా హాస్టల్ స్థితులు మరియు సమస్యల పైన లేక విడుదల సందర్భంగా ప్రాంత హాస్టల్స్ కన్వీనర్ వేల్పుల రాజ్ కుమార్ మాట్లాడుతూ వనపర్తి జిల్లాలో హాస్టల్స్ లో అనేక సమస్యలకు నిలయంగా మారినవని అన్నారు పెబ్బేరు మండలంలోని ప్రభుత్వ బాలికల హాస్టల్ నిర్మాణం పూర్తయి మూడు సంవత్సరాలు కావస్తున్న ఇంకా ప్రారంభానికి నోచుకోలేదని, వనపర్తి జిల్లా కేంద్రంలోని బీసీ బాలుర కళాశాల వసతి గృహంలో విద్యార్థుల అడ్మిషన్స్ సంఖ్యను పెంచాలని, జిల్లాలోని మోడల్ స్కూల్స్ లో ఏఎన్ఎం మరియు విద్యార్థులకు గ్రుడ్లు అందడం లేదని ఆరోపించారు, జిల్లాలోని మైనారిటీ పాఠశాలలోని సమస్యలు పరిష్కరించాలని, ప్రభుత్వము అధికారులు స్పందించి సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు ఈ లేక నీ జిల్లా కలెక్టర్ కి అందజేయడం జరిగిందిలిఈ కార్యక్రమంలో జిల్లా కన్వీనర్ సాతర్ల అర్జున్, జ్ఞానేశ్వర్, దస్తగిరి, వినోద్, భారత్ ,బంటి, భారత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## చాకలపల్లి గ్రామ వాసికి బెంగుళూరు విశ్వవిద్యాలయంలో సన్మానం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చాకల్ పల్లి గ్రామానికి చెందిన పోతుల డాక్టర్ వెంకటేశ్వర రెడ్డికి బెంగుళూరు లోని వెంకటగిరి గౌడ ప్రాంగణంలో బెంగుళూరు విశ్వవిద్యాలయం సన్మానం చేశారు ఆచార్య ఆశాజ్యోతి సాహిత్యం పై ఆగస్టు 4 5 తేదీలలో జరిగిన అంతర్జాతీయ సదస్సులో రచనలు మానవీయత అనే అంశంపై సమర్పణ చేశారు అందుకు గానుఆయనను విశ్వవిద్యాలయ సదస్సు నిర్వాహకులు ఘనంగా సన్మానించారు ఈ కార్యక్రమంలో బెంగుళూరు విశ్వవిద్యాలయం ఉప కులపతి ఆచార్య జయశంకర్ శెట్టి సురవరం ప్రతాప్ రెడ్డి విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య వెలుదండ నిత్యానందరావు యోగి వేమన విశ్వవిద్యాలయం కడప బోర్డు ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఆచార్య ఎన్ ఈశ్వర్ రెడ్డి డాక్టర్ వాసవి వసంత కుమార్ యోగాలయ ఫౌండర్ హైదరాబాద్ ఆచార్య జనార్దన్ బెంగుళూరు యూనివర్సిటీ రిజిస్టర్ మాధురి వాషింగ్టన్ యూఎస్ డాక్టర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలి. - సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ. వెంకటస్వామి.



**గద్వాలటౌన్ మేజర్‌న్యూస్:** ప్రభుత్వపాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులు ఎదుర్కొంటున్న సమస్యలు తక్షణమే పరిష్కరించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి ఏ.వెంకటస్వామి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.మంగళవారం జిల్లా కేంద్రంలోని పాత బస్టాండ్‌లో ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొని సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఐక్య పోరాటాల ద్వారా ఉపాధ్యాయులు తమ సమస్యలను పరిష్కారించుకోవాలని, రాజీలేని పోరాటాల ద్వారా మాత్రమే అన్ని వర్గాల సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు.ఉద్యమాలను నీరు గార్చే పాలకుల విచ్చిన విధానాలు, కుట్రలకు వ్యతిరేకంగా ఉపాధ్యాయులు ఐక్య పోరాటాల ద్వారా ప్రభుత్వం మెడలు వంచాలని పిలుపునిచ్చారు. స్వాతంత్య్రం వచ్చి 75 సంవత్సరాలు ఐన ఇంకా,మానవ వనరుల అభివృద్ధికి ఉపయోగపడే విద్యపై పెట్టుబడి పెట్టకపోవడం శోచనీయమని అన్నారు. ఉపాధ్యాయుల పోరాటం వ్యక్తిగతమైనదికాదని, సమాజ పరిణామాన్ని మార్చే అత్యంత శక్తి వంతమైన ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం జరుగుతున్నాదని అన్నారు.సీపీఎస్ ను రద్దు చేసి ఓపీఎస్ ను పునరుద్ధరణ చేయాలని,ప్రభుత్వ పాఠశాలలను పరిరక్షించాలని, ఖాళీగా ఉన్న ఉపాధ్యాయ పోస్టులను భర్తీ చేయాలని ప్రభుత్వ విద్యా రంగ పరిరక్షణ కోసం ఉపాధ్యాయులు చేసే పోరాటానికి ప్రజలు మద్దతుగా నిలబడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమం లో సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు రేపల్లె దేవదాసు, వివి నరసింహ, ఉప్పేర్ నరసింహ పాల్గొన్నారు.

## ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాలనలో మెరుగుపడిన ప్రజల జీవన ప్రమాణాలు

**- స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటేపల్లి పురుషోత్తం రెడ్డి**



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** మంగళవారం రోజు బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు ఆదేశం మేరకు మహాసంపర్క్ అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని పెద్దగూడెం గ్రామంలో మండల కోశాధికారి కొట్ర రాజేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, పలు రంగాల్లో అమలు చేస్తున్న పథకాలు ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరిచాయని ముఖ్యంగా ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా పక్కా ఇళ్ల నిర్మాణం, ఉజ్వల యోజన ద్వారా ఉచిత గ్యాస్ కనెక్షన్లు, స్వచ్ఛ భారత్ మిషన్, ముద్రా రుణాలు, గ్రామీణ రహదారుల అభివృద్ధి సహకార శాఖ ద్వారా చేనేత మత్స్య పరిశ్రమ పాడి పరిశ్రమ మరియు సింగిల్ విండో సంస్థలను బలోపేతం చేస్తూ ప్రస్తుతం కొనసాగిస్తున్న రుణాల శాతాన్ని అనేక రెట్లు పెంచుతూ ప్రధాని నరేంద్ర మోదీ ప్రభుత్వం గ్రామీణ భారత అభివృద్ధికై యుద్ధ ప్రాతిపదికన పాటు పడుతుందని పేర్కొన్నారు. ఉద్దెర హామీలు ఉత్తుత్త గ్యారెంటీ లతో గద్దెనెక్కి 20 నెలలైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశాడని 18 నెలలైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర నుంచి రావాల్సిన 2300 కోట్ల నిధులు ఆగిపోయాయని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ను గెలిపించి గోసపడుతున్నారని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడడానికి గ్రామీణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అందరు సమిష్టిగా కృషి చేస్తే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు.కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రభారి బండారు కుమారస్వామి మండల అధ్యక్షుడు వెంకటేష్ మండల కోశాధికారి కొట్ర రాజేష్ శక్తి కేంద్ర ఇన్చార్జి నాగరాజు బూత్ కమిటీ అధ్యక్షులు కేశవులు బాలకృష్ణ కార్తీక్ గణేష్ మరియు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## పాఠశాల సందర్శనలో భాగంగా పారిశుద్ధ్య నిర్వహణపై సర్వేలో పలు అంశాలు పరిశీలించిన యునెస్కో ప్రతినిధి సైదులు





**ధరూర్ మేజర్‌న్యూస్:** మండలకేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను యునెస్కో ప్రతినిధి సైదులు పాఠశాలను సందర్శించడం జరిగింది. సందర్శనలో భాగంగా పాఠశాలలో పారిశుద్ధ్య నిర్వహణపై సర్వే చేయుటకు రావడం జరిగింది. ఈ సర్వేలో పాఠశాలలోని పలు అంశాలు పరిశీలించారు. పాఠశాలలోని మరుగుదొడ్ల నిర్వహణ మరియు వాటి పరిశుభ్రత, డ్రింకింగ్ వాటర్ నిర్వహణ, తడి పొడి బర్నింగ్ వ్యర్థాల కాల్చు ప్రదేశాల నిర్వహణ, అలాగే తరగతి గదుల పరిశుభ్రత, మరియు ఓవర్ హెడ్ ట్యాంక్ క్లీనింగ్స్, విద్యార్థిని విద్యార్థుల వాషింగ్ ఏరియా ప్రాంతాలు మరియు డ్రింకింగ్ పాయింట్స్ ముఖ్యంగా కిచెన్ షెడ్ అనగా మధ్యాహ్న భోజనం వండే ప్రాంతం వాటి శుభ్రత, అలాగే రన్నింగ్ వాటర్ సౌకర్యము మరియు విద్యార్థిని విద్యార్థుల చేతులు కడుగు ప్రదేశాల పరిశీలన, అలాగే ఉపాధ్యాయ గదుల పరిశీలన, పాఠశాలలోని బాలికల పరిశుభ్రతపై కూడా ఎన్ఎస్కో ప్రతినిధి ఇంటరాక్ట్ అవడం జరిగింది. కొత్తగా నిర్మిస్తున్న పాఠశాల గదులు, కంప్యూటర్ ల్యాబ్ తదితర వాటిని పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రతాపరెడ్డి మరియు సిఆర్పి నర్సింలు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు మాదక ద్రవ్యాలపై అవగాహన



**ఊట్కూర్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని బిజ్వార్ గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులకు జిల్లా వికలాంగుల వయోవృద్ధులు మరియు ట్రాన్స్ జెండర్స్ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం విద్యార్థులకు మాదక ద్రవ్యాల పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు వాలంటీర్ లక్ష్మీకాంత్, మాట్లాడుతూ డ్రగ్స్, గంజాయి వాడటం వల్ల కలిగే నష్టాల గురించి వాటిని తీసుకుంటే జీవితాలు నాశనం అవుతాయని డ్రగ్స్ కి దూరంగా ఉండాలని అన్నారు.ముఖ్యంగా విద్యార్థులు యువత మీదే టార్గెట్ చేస్తున్నారని యువత ఈ మాదక ద్రవ్యాలకు బానిస అవ్వకుండా చెడు అలవాటుకు దూరంగా ఉంటూ మంచిగా చదువుకొని ఉన్నత స్థాయిలో ఎదగాలని ఉపాధ్యాయులకు తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేష్ కుమార్, రమేష్, గోపాల్, నాగరాజు, మనోహర్, హర్షద్, మరియు నషా ముక్త్ భారత్ అభియాన్ వాలంటీర్ లక్ష్మీకాంత్, సంధ్య, తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం - జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ నారాయణ



**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** ఖరీఫ్ -2025 సీజన్ త్వరలో ప్రారంభం కానునందున కొనుగోలు కేంద్రాల్లో అవసరమైన పరికరాలు సిద్ధంగా ఉంచాలని జిల్లా అదనపు కలెక్టర్ (రెవెన్యూ) లక్ష్మీ నారాయణ అధికారులను ఆదేశించారు. కలెక్టర్ కార్యాలయంలోని తన ఛాంబరులో ఖరీఫ్ -2025 సీజన్‌కు సంబంధించి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలలో అందుబాటులో ఉన్న అవసరమైన పరికరాల పరిశీలన, అవసరమైన పరికరాల ప్రతిపాదనలపై సంబంధిత శాఖల అధికారులు, మార్కెట్ కమిటీ కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మరి ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో టార్పాలిన్స్, మాయిశ్చర్ మీటర్లు, ఎలక్ట్రానిక్ తూకాలు, ప్యాడి క్లీనర్లు, ప్యాడి డ్రయర్లు, ఆటోమేటిక్ ప్యాడి క్లీనర్లు, క్యాలిఫోర్స్, హస్క్ రిమూవర్లు వంటి పరికరాలు అందుబాటులో ఉన్నాయని, ఇంకా అవసరమైన పరికరాలు అందుబాటులో ఉంచాలని సూచించారు. అవసరమైన పరికరాల వివరాలను 2 రోజుల్లో జిల్లా మార్కెటింగ్ శాఖ అధికారికి తెలియజేయాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఖరీఫ్ సీజన్‌కు ప్రకటించినున్న కనీస మద్దతు ధరలపై స్పష్టమైన అవగాహన ఏ.ఈ.ఓ.ల ద్వారా కల్పించాల్సిందిగా వ్యవసాయ శాఖ అధికారులను ఆదేశించారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రస్తుతం ఉన్న పరికరాలు త్వరితగతిన మార్కెట్ కమిటీలకు తిరిగి అప్పగించాలని సంబంధిత శాఖ అధికారులు కో - ఆపరేటివ్, డిఆర్‌డి ఓ శాఖలకు ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా మార్కెటింగ్ అధికారి పుష్పమ్మ, జిల్లా పౌర సరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ విమల, జిల్లా కోపరేటివ్ అధికారి శ్రీనివాసరావు, డిఆర్‌డిఓఏపిఓ సిద్ధయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అంత్యక్రియలకు ఆర్థిక సాయం అందించిన అభిమన్యు రెడ్డి



**రాజాపూర్ మేజర్‌న్యూస్:** మండలం ఇదిగానిపల్లి గ్రామ పంచాయతీలోని నందిగామనికి చెందిన పిట్టెల భాగ్యమ్మ(45) అనారోగ్యంతో మరణించారు. మృతికి సంతాపం తెలిపిన బిఆర్ఎస్ పార్టీ యువనేత చించోడ్ అభిమన్యు రెడ్డి అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం కుటుంబ సభ్యులకు 5000/-రూపాయలు ఆర్థిక సహాయన్ని యువసేన సభ్యుల ద్వారా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అలివేల శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ నరేందర్ రెడ్డి, బీసీ సెల్ %డ% బిఆర్ఎస్కెవి మండల అధ్యక్షులు జెనిగేల శేఖర్ యాదవ్, అభిమన్యు యువసేన మండల ఉపాధ్యక్షులు రామని రాఘవేందర్, గ్రామ ప్రెసిడెంట్ కాగుల రాములు యాదవ్, ధరమోని బాలయ్య యాదవ్, సుంకు శ్రీనివాస్, రామని బాలాస్వామి, ధరమోని మల్లేష్ యాదవ్, జవాజీ గణేష్ యాదవ్, గ్రామస్తులు మరియు బిఆర్ఎస్ పార్టీ నాయకులు, యువసేన సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేసిన అదన కలెక్టర్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల తహసీల్దార్ కార్యాలయంను మంగళవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను ఏ విధంగా బుక్ చేస్తున్నది, భూభారతి, రేషన్ కార్డుల దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. తహసీల్దార్ శేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్, ఆర్ఐలు జశ్వంత్, శశికిరణ్, సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్హులైన ప్రతీ ఒక్కరికి ఇందిరమ్మ ఇళ్లు



**నవాబుపేట్ మేజర్ న్యూస్:** అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు వస్తుందని ఎంపీడీవో జయరాం నాయక్ పేర్కొన్నారు. మండల వ్యాప్తంగా ఇందిరమ్మ ఇల్లు అర్హత కలిగిన జాబితాలో ఉన్న లబ్ధిదారుల సమాచారం సేకరణ సర్వేలో భాగంగా పంచాయతీ కార్యదర్శులు సమాచారాన్ని సేకరించి ఆన్లైన్లో నమోదు చేస్తున్నారు. మంగళవారం ఎంపీడీవో జయరాం నాయక్ మండల పరిధిలోని గురుకుంట గ్రామంలో ఆన్లైన్ నమోదు చేసే ప్రక్రియలో పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాబితాలో ఉన్న లబ్ధిదారుల వివరాల సేకరణ ప్రక్రియ మండల వ్యాప్తంగా కొనసాగుతుందని,కాగా వివరాల సేకరణలో సర్వర్ సరిగ్గా పనిచేయక పంచాయతీ కార్యదర్శి ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని ఎంపీడీవో స్వయంగా పర్యవేక్షించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఏపీఓ జ్యోతి,పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్ రెడ్డి లబ్ధిదారులు పాల్గొన్నారు.

## 13 మేకలు మృతి



**గండీడ్ మేజర్ న్యూస్:** రైతు పామాయిల్ తోటకు పిచికారి చేయడానికి యూరియా, ఫొటాస్ కలిపిన ద్రావణాన్ని మేకలు త్రాగి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన జంగం రెడ్డి పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మేకల కాపరి అయిన గుట్ట కేశవులు పామాయిల్ తోటలో పనిచేస్తూ మేకలని పెంచుకొని జీవనం కొనసాగిస్తున్నాడు. మంగళవారం పామాయిల్ తోటకు యూరియా, పోటాస్ పిచికారి చేయడానికి డ్రమ్ములో ద్రావణాన్ని కలిపి ఉంచడంతో 13 మేకలు ద్రావణాన్ని త్రాగిమృతి చెందాయని యజమాని తెలిపారు. సమాచారం అందుకున్న రెవెన్యూ ఇన్స్పెక్టర్ యాసీన్, వెటర్నరీ సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని పంచనామ చేసి ప్రభుత్వానికి నివేదిక అందజేయనున్నట్లు తెలిపారు. మేకల కాపరి అయిన గుట్ట కేశవులు అప్పులు చేసి మేకలను పెంచుకుంటూ జీవనం కొనసాగిస్తున్నానని మేకలు చనిపోవడంతో మా కుటుంబం రోడ్డు పాలు అవుతుంది అని ప్రభుత్వ ఆదుకొని నష్టపరిహారం అందించాలని కోరాడు.

## మాజీ మార్కెట్ చైర్మన్ పర్వత్ రెడ్డిని పరామర్శించిన ఎమ్మెల్సీ కే దామోదర్ రెడ్డి



**తెలకపల్లి మేజర్ న్యూస్ :** తెలకపల్లి మండల పరిధిలోని బండపల్లి గ్రామానికి చెందిన నాగర్ కర్నూల్ మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ మంద పర్వత రెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురై హైదరాబాదులోని కిమ్స్ ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నడంతో విషయం తెలుసుకున్న ఎమ్మెల్సీ కూచుకుల్ల దామోదర్ రెడ్డి సోమవారం కిమ్స్ ఆస్పత్రికి చేరుకొని పర్వత్ రెడ్డి ని పరామర్శించి వారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచించినట్లు తెలిపారు.

## బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే ఆర్థిక సహాయం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మండల కేంద్రానికి చెందిన పబ్బతి బాలయ్య (45) మృతి చెందడంతో ఆ కుటుంబానికి ఎమ్మెల్యే తూడి మెగా రెడ్డి ఆర్థిక సహాయం కింద 5000 రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు మృతిచెందిన విషయాన్ని ఉమ్మడి మండలా ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి సత్యశీల రెడ్డి ఎమ్మెల్యే దృష్టికి తీసుకురావడంతో ఆయన స్పందించి మానవతా దృక్పథంతో రూపాయలు పంపించగా కాంగ్రెస్ నాయకులు అందజేశారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షుడు శివన్న ఉపాధ్యాయులు నా శేషు యాదవ్ వనపర్తి జిల్లా యువజన కాంగ్రెస్ ఆర్టిఐ చైర్మన్ వెంకటయ్య సోషల్ మీడియా కోఆర్డినేటర్ ప్రవీణ్ కుమార్ గొల్లపుల్లయ్య కొంపల్లి కృష్ణయ్య శ్రీశైలం తదితరులున్నారు.

## అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలి ఎంపీడీవో వెంకట్రాములు



**కల్వకుర్తి మేజర్‌న్యూస్:** గ్రామ పంచాయతీల అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో వెంకట్రాములు తెలిపారు. మంగళవారం పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శులతో సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామ పంచాయతీల వారీగా నేషనల్ పంచాయతీ అవార్డ్స్ తయారు చెయ్యాలని సూచించారు, అదేవిధంగా గ్రామ పంచాయతీల వారీగా వార్డుల వారీగా మార్జిన్ స్టేట్మెంట్లు తయారుచేయాలన్నారు, ప్రతి గ్రామపంచాయతీలో పారిశుధ్యం పై ప్రత్యేక దృష్టి పెట్టాలని, వన మహోత్సవ కార్యక్రమాన్ని పూర్తి చేయాలని పంచాయతీ కార్యదర్శులకు ఎంపీడీవో సూచించారు, గ్రామాలలో ఎలాంటి సమస్యలు తలెత్తకుండా ఎప్పటికప్పుడు పూర్తి చేయాలని ఎంపీడీవో పేర్కొన్నారు, ఈ సమావేశంలో మండల పర్యవేక్షకులు విజయభాస్కర్, పంచాయతి కార్యదర్సులు తదితరులు ఉన్నారు.

## ఫర్టిలైజర్ దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి తనిఖీ



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** ఉప్పునుంతల మండలంలో జిల్లా వ్యవసాయ అధికారి యశ్వంత్ రావు ఫర్టిలైజర్ దుకాణాలలో తనిఖీలు నిర్వహించారు. మండలంలో మామిళ్ళపల్లిలో తిరుమల ట్రేడర్స్, ఉప్పునుంతలలోని ఆగ్రో రైతు సేవ కేంద్రం, మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (%ూాజూ%) తనిఖీలు నిర్వహించారు. సందర్భంగా జిల్లా వ్యవసాయ శాఖ అధికారి మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఎరువులు కొరత లేకుండా చూడాలని మరియు విక్రయించిన ఎరువులను రికార్డులో నమోదు చేయాలని సూచించారు. ఎరువులు మందులు అధిక ధరకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అచ్చంపేట సహాయ వ్యవసాయ సంచాలకులు శ్రీ ఎం. చంద్రశేఖర్ గారు మరియు మండల వ్యవసాయ అధికారి రమేష్ గారు ఏఈఓ మహేష్ పాల్గొన్నారు.

## భారతీయ జనతా పార్టీ చేపట్టిన మహా సంపర్క్అభియాన కార్యక్రమంలో పాల్గొన్న బిజెపి నాయకులు : మండల అధ్యక్షుడు చెన్నయ్య



**పెద్దమందడి మేజర్ న్యూస్:** భారతీయ జనతా పార్టీ చేపట్టిన మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా పెద్దమందడి మండలంలోని చిన్న మందడి పామిరెడ్డిపల్లి వీరాయిపల్లి తదితర గ్రామాలలో ఇంటింటికి బిజెపి కార్యక్రమంలో భాగంగా మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య ఆధ్వర్యంలో నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో చేసిన అభివృద్ధి కార్యక్రమాలపై ఇంటింటికి కరపత్రాలు పంచుతూ వివరించడం జరిగింది. త్వరలో జరగబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బిజెపికి ఓటు వేసి గెలిపించగలరని వివరిస్తూ ప్రతి ఒక్కరిని కలవడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముప్పూరి చెన్నయ్య మండల ప్రధాన కార్యదర్శి సుక్క మధు దత్తాత్రేయ రెడ్డి కార్యదర్శి రాములయ్య బాలకృష్ణ ఉపాధ్యక్షులు జి వెంకటేష్ జడ్పిటిసిల కన్వీనర్ కే తిరుపతయ్య జిల్లా కార్యవర్గ సభ్యులు సి యాదయ్య బూత్ అధ్యక్షులు మార్చరాజు నాగరాజు సీనియర్ నాయకులు సీనియర్ నాయకులు బాలరాజు కిషన్ నాయక్ పెద్ది రామకృష్ణ సుక్క శివకుమార్ వెంకటస్వామి నరేష్ శ్రీనివాసులు తదితర కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఇంటింటికి బిజెపి ప్రచారం



**గోపాలపేట మేజర్ న్యూస్ :** మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా మండల పరిధిలోని తాడిపర్తి గ్రామంలో ఇంటింటికి బిజెపి ఇంటికి బూత్ కమిటీ ప్రచారం చేపట్టారు బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు సబిరెడ్డివెంకట్ రెడ్డి పాల్గొని ఇంటింటికి వెళ్లి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 11 సంవత్సరాలుగా చేపట్టినఅభివృద్ధి పథకాలపై ప్రచారం చేస్తూ కరపత్రాలు పంపిణీ చేయడం జరిగింది స్థానిక సంస్థల ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి ఓటు వేసి గెలిపించాలని కోరుతూ ప్రచారం చేపట్టారు ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి కదిరి మధు మాజీ మండల అధ్యక్షుడుఅరవింద్ రెడ్డి జనరల్ సెక్రటరీ వామన్ గౌడ్ శివ అశోక్ రెడ్డి శ్రీశైలం అంజి శివ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిపాలవారోత్సవాలు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని చిమనగుంటపల్లి గ్రామం అంగనవాడీ కేంద్రంలో తల్లిపాల వారోత్సవాలు నిర్వహించిన అంగన్వాడీ టీచర్లు తల్లిపాల ప్రాముఖ్యతను గర్భిణీ స్త్రీలకు బాలింతలకు అంగన్వాడి టీచర్లు వివరించారు. తల్లిపాలలో ఉండే పోషకాలు మరే ఇతర ఆహారంలో లో ఉండదని బిడ్డ పుట్టిన తర్వాత సంవత్సరం వరకు తల్లిపాలు కచ్చితంగా ఇవ్వాలని తెలిపారు. ఈ కార్యకమంలో గ్రామంలోని అంగన్వాడ్ టీచర్ల %ఖ%. మండల, %ఎ%. రుక్మిణీదేవి, %ూ%. విజయ, లక్ష్మి గ్రామ పంచాయతి సెక్రటరీ మద్దిలేటి తదితరులు పాల్గొన్నారు.

## హైదరాబాద్‌లో దేవాదాయ శాఖ మంత్రిని కలిసిన మండల నాయకులు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని మల్ రెడ్డి పల్లి గ్రామంలో శితిలావస్థలో ఉన్న శ్రీశ్రీశ్రీ ఉలిగేశ్వరి మాత దేవాలయం పునరనిర్మాణం చేపట్టాలని కోరుతూ రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ ను గ్రామ పెద్దలు కలిసి విజ్ఞప్తి చేశారు. అందుకు మంత్రి సానుకూలంగా స్పందించి నూతన నిర్మాణంకోసం తప్పకుండ ప్రభుత్వం నుండి నిధులు అందిస్తాం అని హామీ ఇవ్వడం జరిగింది. ఇట్టి కార్యక్రమం లో గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గోపాల్ ఓబీసీ మండల అధ్యక్షులు శివకుమార్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి బాలరాజ్ ఓయూ జే ఏ సి నాయకులు మహేష్ పాల్గొనడం జరిగింది.

## సబ్సిడీపై రైతులకు సాగు పరికరాలు

**- ఎస్సీ, ఎస్టీ మహిళా రైతులు అర్హులు**

**- సన్నకారు రైతులకు 50 శాతం,పెద్దకారు రైతులకు 40 శాతం సబ్సిడీ**

**మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్**



**మాగనూర్ / కృష్ణ మేజర్ న్యూస్ :** సబ్మిషన్ ఆన్ అగ్రికల్చర్ మెకనైజేషన్ (ఎస్ఎంఏఎం) 2025-26 లో భాగంగా అర్హులైన రైతులకు వ్యవసాయ యంత్ర సాగు పరికరాలు సబ్సిడీ పై అందజేయనున్నట్లు ఉమ్మడి మండల వ్యవసాయ అధికారిసుదర్శన్ గౌడ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఎస్సీ, ఎస్టీ వర్గాలకు చెందిన మహిళా రైతులు అర్హులన్నారు. చిన్నా , సన్న కారు రైతులు (5 ఎకరాల లోపు భూమి ఉన్న) వారికి 50 శాతం సబ్సిడీ, 5 ఎకరాల పై ఉన్న రైతులకు 40 శాతం సబ్సిడీ పై వ్యవసాయ పనిముట్లు అందించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో బ్యాటరీ, చేతి పంపులు, పవర్ ఆపరేటెడ్ స్ప్రెయెర్స్ ,రోటవేటర్స్, కల్టివేటర్, బ్రష్ కట్టర్, కేజీ వీల్స్, ఎంబి ప్లావ్, పరికరాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. కావున సాగు పరికరాలు కావాల్సిన రైతులు అప్లికేషన్ ఫారంతో పాటు పట్టాదారు పాస్ పుస్తకం, ఆధార్ కార్డు, ట్రాక్టర్ ఆర్సి జిరాక్స్ కాఫీలను జతచేసి మండలంలోని రైతు వేదికలో వ్యవసాయ అధికారులకు సమర్పించాలని పేర్కొన్నారు. ముఖ్యంగా వ్యవసాయం చేస్తూ వ్యవసాయ యాంత్రికరణలో లబ్ధి పొందని మహిళా రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా లబ్ధిదారుల ఎంపిక అనంతరం సంబంధిత యంత్ర పరికరం సరఫరా చేసే కంపెనీ పేరుపై డీడీ తీయాలన్నారు. కావున మండలంలోని అర్హులైన రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి సుదర్శన్ గౌడ్ కోరారు.

## లేఅవుట్ అప్రూవల్ ఉన్న వెంచర్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయండి

**- మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్**



**కల్వకుర్తి మేజర్ న్యూస్ :** మున్సిపాలిటీలో డిటిసిపి వెంచర్లలో ఫైనల్ లేఅవుట్ అప్రూవల్ ఉన్న వెంచర్లలోనే ప్లాట్లు కొనుగోలు చేయాలని మున్సిపల్ కమిషనర్ మహమ్మద్ షేక్ తెలిపారు. మంగళవారం మున్సిపల్ కార్యాలయంలోని ఆయన చాంబర్లో మాట్లాడుతూ కల్వకుర్తి మున్సిపాలిటీలో డిటిసిపి వెంచర్లలో పూర్తిస్థాయిలో అభివృద్ధి చేయకుండానే అన్ని అనుమతులు ఉన్నాయని ప్రజలను మభ్యపెడుతూ ప్లాట్లను విక్రయిస్తున్నారన్నారు, ఫైనల్ అప్రూవల్ లేని వెంచర్లలో మున్సిపాలిటీ నుండి ఎలాంటి అభివృద్ధి పనులు జరగవని కమిషనర్ తెలిపారు, అట్టి వెంచర్లలో ఇంటి నిర్మాణం కోసం అనుమతులు ఇవ్వమని కమిషనర్ స్పష్టం చేశారు, ఇటీవల అప్రూవల్ లేని కొన్ని డిటిసిపి వెంచర్లు తమ దృష్టికి వచ్చాయని, పెనాల్టీలతో ఫైనల్ అప్రూవల్ చేయడం జరిగిందని కమిషనర్ వివరించారు, అలాంటి వెంచర్లలో ఇంటి నిర్మాణం చేసుకునేటప్పుడు ఇబ్బందులు తలెత్తుతాయని ఇది ప్రజలు గమనించాలని సూచించారు, డిటిసిపి ఫైనల్ అప్రూవల్ ఉన్న వెంచర్ల లోనే ప్లాట్లను కొనుగోలు చేస్తే ప్రజలకు ఎలాంటి ఇబ్బంది ఉండదని కమీషనర్ సూచించారు, ఫైనల్ అప్రూవల్ లేని వెంచర్లలో ప్లాట్లు కొని ప్రజలు మోసపోవద్దని, అన్ని అనుమతులు ఉన్నాయా లేవా చూసుకొని ప్లాట్లను కొనుగోలు చేయాలని కమిషనర్ పేర్కొన్నారు.

## అయ్యప్ప దీక్షపరులు సంఘ సేవకులైన సత్యం, రంగం శ్రీనివాసులు కు సన్మానం చేసిన వాకిటి శ్రీధర్



**వనపర్తి టౌన్ మేజర్‌న్యూస్:** సంఘసేవకులు సత్యంకి వాకిటి సన్మానం అయ్యప్ప ధీక్షాపరులు, సంఘసేవకులు కూరగాయల సత్యం మరియు రంగం శ్రీనివాసులు జన్మదిన సందర్భంగా మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్ ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమములో రంగాపురం. కృష్ణారెడ్డి,భాస్కర్,సుగురు శ్రీనునువాసులు చందు నారాయణ జి. ఎన్.శ్రీను, బాలరాజు, వడ్డే.మన్నెం తదితరులు ఉన్నారు.

## పోచమ్మ గుడికి రోడ్డు నిర్మాణం



**తెల్కపల్లి మేజర్ న్యూస్ :** మండల కేంద్రంలో పోచమ్మ గుడికి కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు సొంత నిధులు వెచ్చించి మంగళవారం రోడ్డు నిర్మాణం చేశారు. గుడి చుట్టూ కొంతకాలంగా మురుగు నీరు పేరుకపోయి భక్తుల రాకపోకలు నిలిచిపోయాయి, ఈ క్రమంలో వచ్చే వారంలో బోనాల పండుగ నిర్వహించనున్నారు, బోనాల పండుగను, భక్తుల ఇబ్బందులను గమనించిన కాంగ్రెస్ పార్టీ టౌన్ ప్రెసిడెంట్ వారణాసి శ్రీనివాసులు గుడికి రోడ్డు ఏర్పాటు చేసి భక్తుల రాక పోకలకు ఇబ్బందులు తొలగించారు , దీంతో పలువురు యువకులు పట్టణ అధ్యక్షుడికి కృతజ్ఞతలు తెలిపారు.

## ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించిన బిజెపి నాయకులు



**వనపర్తి రూరల్ మేజర్ న్యూస్ :** బిజెపి రాష్ట్ర అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్సీ ఎన్ రామచంద్రరావు గారి ఆదేశం మేరకు మహాసంపర్క్అభియాన్ ఇంటింటికి బిజెపి కార్యక్రమాన్ని పెద్దగూడెం గ్రామంలో మండల కోశాధికారి కొట్ర రాజేష్ ఆధ్వర్యంలో మండల అధ్యక్షుడు వెంకటేష్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటెపల్లి పురుషోత్తం రెడ్డి మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోందని, ఉద్దెర హామీలు ఉత్తుత్త గ్యారెంటీ లతో గద్దెనెక్కి 20 నెలలైనా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హామీలు అమలు చేయకుండా ప్రజలను నిలువునా మోసం చేశాడని 18 నెలలైనా స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించకపోవడంతో కేంద్ర నుంచి రావాల్సిన 2300 కోట్ల నిధులు ఆగిపోయాయని రాష్ట్ర ప్రజలు కాంగ్రెస్ను గెలిపించి గోసపడుతున్నారని కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలకు ప్రత్యామ్నాయంగా బిజెపి పార్టీకి మద్దతుగా నిలబడడానికి గ్రామీణ ప్రజలు సిద్ధంగా ఉన్నారని అందరు సమిష్టిగా కృషి చేస్తే ఎన్నికల్లో బిజెపి జెండా ఎగరం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల ఎన్నికల జిల్లా కన్వీనర్ మెంటే పల్లి పురుషోత్తం రెడ్డి స్థానిక సంస్థల ఎన్నికల మండల ప్రబారి బండారు కుమారస్వామి మండల అధ్యక్షుడు వెంకటేష్ మండల కోశాధికారి కొట్ర రాజేష్ శక్తి కేంద్ర ఇన్చార్జి నాగరాజు బూత్ కమిటీ అధ్యక్షులు కేశవులు బాలకృష్ణ కార్తీక్ గణేష్ మరియు గ్రామ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## కూలీల కొరతతో ఆలస్యంగా వరి నాట్లు - వెదజల్లే పద్ధతి పై అనుమానాలు



**గోపాలపేట మేజర్ న్యూస్ :** గోపాలపేట మండలంలో సరైన సమయానికి కూలీలు దొరకకపోవడంతో రైతులు ఆలస్యంగా వరి నాట్లు వేసుకుంటున్నామని వాపోతున్నారు ఈఏడాది ఖరీఫ్ సీజన్లో పొలాలు చదును చేసుకుని వరి నాటుకోవడానికి సిద్ధంగా ఉన్న కూలీల కోసం దాదాపు వారం రోజులు ఆగవలసి వస్తుంది రైతులు అంటున్నారు ప్రతి ఏడాది మాదిరిగా రోహిణి కార్తిలో వరి నాటేందుకు తూకాలు పోసుకున్నారు ఆలస్యంగా వరి నాటడంతో రోజురోజుకు వరి నారు ఏపుగా పెరిగి దిగుబడి తక్కువ వస్తుందేమోనని భయపడుతున్నారు దీంతో పక్క మండలాల నుంచి కూలీలు వస్తున్నారు ఒకప్పుడు ఈ ప్రాంతంలో సాగునీరు లేక చెరువులు కుంటలు తోపాటు బోరు బావులు పైనే ఆధారపడి వరి వరి పంట వేసుకునేవారు అయితే కల్వకుర్తి ఎత్తిపోతల పథకం ద్వారా డీ-8 కాలువల ద్వారా సాగునీరు రావడంతో మెట్ట పొలాలు కూడా తరి పొలాలుగా మార్చి వరి పంటలు వేస్తున్నారు దీంతో వరిశిస్తూ ఎక్కువ పొలాలు కావడంతో కూలీల కొరత ఏర్పడి రైతులకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయని అంటున్నారు పక్క మండలాల నుంచి కూలీలుఈ ప్రాంతానికి వచ్చి నాట్లు వేస్తున్నారు దీంతో రైతులకు పెట్టుబడి తో పాటు రవాణా ఖర్చులు అధికమవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు అయితే వ్యవసాయ శాఖ అధికారులు వెదజల్లే డ్రం సీడ్ పద్ధతిని ఉపయోగించి పంటలు వేసుకోవాలని అవగాహన కల్పిస్తున్నారు కానీ కొంతమంది రైతులకు వెదజల్లే పద్ధతిపై అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు మా మాభూమి చౌడు నెలలని నీరు ఇంకా కుండా ఉండి మొలక మునిగిపోయి పంట రాదు అని చెప్తున్నారు ఈ విషయంపై వ్యవసాయ అధికారులు అవగాహన కల్పించడంలో విఫలమయ్యారు అని పలువురు రైతులు చర్చించుకుంటున్నారు వెదజల్లే పద్ధతి డ్రం సీడ్ పద్ధతి పై అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని అవగాహన కల్పిస్తే ఈ ప్రాంత రైతులు నాటే పద్ధతి మర్చిపోయ వెదజల్లే పద్ధతి పై ఆశక్తితో చూపుతారు అనుకుంటున్నారు.

## బీఆర్ఎస్ పై కాంగ్రెస్,బీజేపీ రెండు పార్టీలు కలిపి చేస్తున్న కక్షసాధింపు చర్యల్లో భాగమే కాళే శ్వరం కమిషన్ నివేదిక





**గద్వాల ప్రతినిధి మేజర్ న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్ని కుట్రలు చేసినా ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని బాసు హనుమంతు నాయుడు అన్నారు. హైదరాబాద్ కేంద్ర, కార్యాలయ తెలంగాణ భవన్ నుంచి కాళేశ్వరం కమిషన్ పై అబద్ధపు ప్రచారాలు నిర్వహిస్తూ మరియు ఇచ్చిన హామీలు అమలు చేయక కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కాలయపన పై మాజీ మంత్రి హరీష్ రావు మీడియా ద్వారా నిర్వహించిన పవర్ పాయింట్ ప్రెజెంటేషన్‌ను లిడ్ స్క్రీన్ ద్వారా బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో పార్టీ నాయకులతో కలిసి,బాసు హనుమంతు నాయుడు వీక్షించారు. ఈ సందర్భంగా బాసు హనుమంతు నాయుడు మాట్లాడుతూ కాళేశ్వరం కమిషన్ పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ లో హరీష్ రావు కుండ బద్దలు కొట్టారని బాసు హనుమంతు నాయుడు అన్నారు. ఒక్క అబద్ధం ఆడితే వెయ్యి అబద్ధాలు ఆడాల్సి వస్తదన్న పెద్దల మాటను కాంగ్రెస్ వాళ్ళు నిజం చేస్తున్నారు అని అన్నారు.కాళేశ్వరంలో లక్ష కోట్ల అవినీతి అంటూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు పనికిమాలిన అబద్ధం ఒకటి చెప్పి అధికారంలోకి వచ్చాక,ఆ అబద్ధం నిజమని నిరూపించేందుకు ఇప్పుడు వంద అబద్దాలు ఆడుతున్నారు అని కాంగ్రెస్ ప్రభుత్వం పై బాసు హనుమంతు నాయుడు మండిపడ్డారు. మీరెన్ని కమిషన్లు వేసిన,మీరెంత విచారణ చేసిన,మీరు ఎన్ని వందల పేజీల రిపోర్టులు బయటపెట్టిన,ఎదుర్కొనేందుకు బిఆర్ఎస్ పార్టీ సిద్ధంగా ఉందని ధీమా వ్యక్తం చేశారు. 60 ఏండ్ల మీ కాంగ్రెస్ ప్రభుత్వం లో సాధ్యం కానీ పనిని,కేవలం మూడేండ్లలో కాళేశ్వరం ప్రాజెక్టు పూర్తి చేసి తడారిన మడుల్లో నీళ్లు తడిపిన నాయకుడు కేసీఆర్ అని గుర్తు చేశారు. మీరెన్ని అబద్ధపు పేజీలు బయటపెట్టిన ఈ నిజాన్ని చెరిపేయలేరు అని అన్నారు. ఈ సమావేశంలో నాగర్ దొడ్డి వెంకట రాములు, చక్రధర్ రావు,జి.రాఘవేంద్ర రెడ్డి,అంగడి బసవరాజ్,పటేల్ జనార్దన్ రెడ్డి,ఆతుకూరి రెహమాన్, మోనేష్, కొత్తపల్లి వెంకటేశ్వర రెడ్డి, బీచుపల్లి, కురవ పల్లయ్య,ఎస్.రాము నాయుడు,గంజిపేట రాజు, వెంకటేష్ నాయుడు,టవర్ ముక్బల్, మహదేవప్ప, డి.శేఖర్ నాయుడు,రాయపురం వీరేష్, గోవిందు, మద్దిలేటి, రజిని బాబు,ముని మౌర్య, రోల్లి కృష్ణ, కంగారు తిమ్మప్ప, అబ్రహం, అంజి, గోవర్ధన్, ఓబులేష్, రాముడు, వెంకటేష్, తిమ్మప్ప, గోనుపాడు రాము,నాగరాజు,ఆంజనేయులు,మరియు పార్టీ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణనికి భూమిపూజ



**ఊట్కూరు మేజర్ న్యూస్:** ఊట్కూరు మండల పరిధిలోని పెద్దపోర్ల గ్రామంలో మంత్రి వాకిటి శ్రీహరి ఆదేశాల మేరకు మంగళవారం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి పంచాయతీ కార్యదర్శి శివ, హౌసింగ్ ఈవో అబ్దుల్ జోష్, ఊట్కూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు విగ్నేశ్వర్ రెడ్డి, ముగ్గు పోసి (మార్కింగ్) పూజ కార్యక్రమ అనంతరం పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇందిరమ్మ ఇండ్లు మంజూరైన లబ్ధిదారులు ప్రభుత్వ నియమ నిబంధనల ప్రకారం ఇందిరమ్మ ఇళ్ళను త్వరగా నిర్మించుకొని ప్రభుత్వం నుండి వచ్చే బిల్లులు పొందాలని లబ్ధిదారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పెద్ద పోర్ల గ్రామ అధ్యక్షుడు కృష్ణయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి ఎం అంజప్ప, గుర్రాల శంకర్, కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సరోగసి చట్టం 2021 నిబంధనలకు విరుద్ధంగా నడిపిస్తున్న ఆసుపత్రుల పై చర్యలు తీసుకోవాలి

**-ప్రగతిశీల మహిళా సంఘం డిమాండు**



**నారాయణపేట జిల్లా ప్రతినిధి మేజర్ న్యూస్ :** జిల్లా కేంద్రంలో సింగారం గేట్ దగ్గర డిప్యూటీ వైద్య ఆరోగ్య అధికారి శైలజ పలు డిమాండ్లపై వినతి పత్రం ఇవ్వడం జరిగింది అనంతరం పిఓడబ్ల్యూ రాష్ట్ర సహాయ కార్యదర్శి జయ మాట్లాడుతూ మంజుల మాట్లాడుతూ సరోగసి 2021 చట్టం ప్రకారం నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ఆసుపత్రులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు అద్దె గర్భం ఆదాయాన్ని పెంచి పోషిస్తున్న సృష్టి ఫర్టిలిటీ హాస్పిటల్లో ఇలాంటి సంఘటనలు జరుగుతున్నాయి అన్నారు. ఈ చట్టానికి విరుద్ధంగా శిశువు విక్రయాలకు పాల్పడుతున్న హైదరాబాద్ సిటీ కేంద్రంలో ఉన్న సృష్టి ఫర్టిలిటీ ఆసుపత్రిలో డాక్టర్ గా పనిచేస్తున్న నమ్రత కేసులో రోజురోజుకు కొత్త వెలుగు చూస్తున్నమన్నారు. ఈ కార్యక్రమంలో పిఓడబ్ల్యూ జిల్లా కోశాధికారి మహాదేవి, జిల్లా కమిటీ సభ్యులు సావిత్రమ్మ, మంజుల, సునీత, శంకరమ్మ, దస్తమ్మ జిల్లా ఉపాధ్యక్షులు బి నరసింహ, జిల్లా సహా కార్యదర్శి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## పేకాట స్థావరంపై పోలీసుల దాడి : ఆరుగురు అరెస్ట్



**కోడేరు, మేజర్ న్యూస్:** మండల పరిధిలోని మైలారం గ్రామంలో బోయ రామకృష్ణ అనే వ్యక్తి ఇంట్లో పెబ్బేరుకు చెందిన నలుగురు అలాగే మైలారం గ్రామానికి చెందిన ఇద్దరు కలిసి పేకాట ఆడుతున్న విషయం తెలుసుకున్న కోడేరు ఎస్సై జగదీశ్వర్ పేకాట స్థావరంపై దాడి చేసి ఆరుగురిని అరెస్టు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెబ్బేరు కు చెందిన ప్రభాకర్, ప్రవీణ్ గౌడ్, భరత్, రంగి మైలారం గ్రామానికి చెందిన బోయ రామకృష్ణ, మరో వ్యక్తితో కలిపి ఆరుగురిని అరెస్టు చేసి కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే 5,200 రూపాయల నగదు, మొబైల్ ఫోన్లు, బైకులు స్వాధీనం చేసుకున్నట్లు ఆయన తెలిపారు.

## ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలి - మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి




**నాగర్ కర్నూల్ రూరల్ మేజర్ న్యూస్ :** పట్టణం లోని దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ తప్పనిసరిగా తీసుకోవాలని మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి అన్నారు. పట్టణంలో లైసెన్స్ తీసుకోని దుకాణాలను మునిసిపల్ కమిషనర్ నాగిరెడ్డి మంగళవారం మూసివేయించారు. ఈ సందర్భంగా మునిసిపల్ కమిషనర్ మాట్లాడుతూ... పట్టణంలోని దుకాణ యజమానులు ట్రేడ్ లైసెన్స్ తీసుకొని పట్టణాభివృద్ధికి సహకరించాలని కోరారు. లేనిచో దుకాణాలను మూసి వేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

## వ్యవసాయ కాడెద్దు మృతి కన్నీరు పెట్టిన రైతు



**దామరగిద్ద మేజర్ న్యూస్ :** మండల పరిధిలోని లోకుర్తి గ్రామానికి చెందిన మాల ప్రశాంత్ అనే యువ రైతు తన పొలంలోని షెడ్డులో రోజులాగే 04-07-2025 రోజు రాత్రి సమయంలో పశువుల కోసం వేసుకున్న టీన్ల షెడ్డులో రెండు ఎద్దులను కట్టేసి రావడమైనది.మరుసటి రోజు యజమాని ఉదయం 5:30 గం. ల సమయానికి పొలానికి వెళ్ళి చూడగా ఎద్దు కడుపు ఉబ్బి నోటిలో నుండి రక్తపు నురుగుతో చనిపోయి ఉంది. దీన్ని చూసిన రైతు ప్రశాంత్ గుండెలవిసేలా బోరున విలపించారు.ఇట్టి ఎద్దు ధర 70,000/-రూ/లు ఉంటుంది అని చుట్టుపక్కల పొలాల రైతులు చెబుతున్నారు.కావున ప్రభుత్వం చొరవ తీసుకొని యువరైతు ప్రశాంత్ కు ఆర్థిక సహాయం అందించి తన వ్యవసాయాన్ని యధావిధిగా కొనసాగించేలా సహకరించి సహాయం చేయగలరని ప్రశాంత్ తన తల్లి తిప్పమ్మ వేడుకుంటున్నారు.

## బాల్యవివాహాలతో తీవ్ర అనర్థాలు

### జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర



**పాలమూరు మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల వల్ల తీవ్ర అనర్థాలు ఉంటాయని జిల్లా న్యాయ◌ుశవాధికార సంస్థ కార్యదర్శి ఇందిర అన్నారు. మంగళవారం హన్వాడ మండలం, టంకర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన న్యాయ సేవ అవగాహన సదస్సులో ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. బాలలందరికి చదువుకునే అవకాశం కల్పించాలని, పనిలో పెట్టరాదన్నారు. బాలల హక్కులను కాపాడాలన్నారు.బాల్య వివాహాలు జరగకుండా చూడాలన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రన్ని సందర్శించి, మానసిక ఆరోగ్య సంరక్షణ చట్టం 2017, మానసిక అనారోగ్యం తో బాధపడుతున్న పిల్లలు, వ్యక్తుల కోసం మేధో వైకల్య చట్టం 2024 ను వివరించారు. పిల్లల ఆరోగ్య రక్షణ చర్యలు తీసుకోవాలని, హోమ్స్ లో చేర్పించేలా చూడాలన్నారు. కార్యక్రమం లో పాఠశాల సిబ్బంది, వైద్య ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాడలేని జాబ్ క్యాలెండర్ ..!



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారం చేతపట్టి నేటికీ 19 నెలలు గడుస్తున్న జాబ్ క్యాలెండర్ జాడలేదని కున్సి గ్రామ బీఆర్ఎస్ యువ నాయకులు భీమ్ ఆరోపించారు. ఈ సందర్భంగా మంగళవారం పత్రిక సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అధికారం చేపట్టడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళా అన్ని వర్గాల ప్రజలకు సమ న్యాయం చేస్తామని ఇష్టాగోష్టిగా హామీలు ఇచ్చి అమలుకు నోచుకోలేదని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకాన్ని అందరికీ వర్తిస్తామని చెప్పి రేషన్ కార్డు ప్రామాణికంగా పెట్టి కొందరికే పరిమితం చేయడం బాధాకరమని అన్నారు. ఏడాదిలోపే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి ఇలా రేవంత్ రెడ్డి ప్రభుత్వం కాలయాపన చేయడంతో పాటు నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడటం సరికాదన్ని మండిపడ్డారు. నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు కల్పించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి ప్రజలు, రైతులు, నిరుద్యోగులపై చిత్త శుద్ధి లేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదేవిధంగా వృద్ధులకు 2 వేల ఫించన్ ను 4 వేలకు, వికలాంగులకు రూ.4 వేల నుంచి రూ 6 వేలు పెంచి ఫించన్ అందిస్తామని హామీ ఇప్పటివరకు ఊసే లేదని వాపోయారు. కాబట్టి కాంగ్రెస్ ప్రభుత్వం మాటల్లో కాదు చేతల్లో ఇచ్చిన హామీలను సంపూర్ణంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## 42 శాతం రిజర్వేషన్లు కల్పించాలి



**కృష్ణ మేజర్ న్యూస్ :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికలో ఇచ్చి హామీ మేరకు బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు తప్పక కల్పించాలని ఉమ్మడి మండల బీజేపీ అధ్యక్షులు నల్లే నర్సప్ప డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బీసీ డిక్లరేషన్ లో అంగురర్భాటాలు నిర్వహించి బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, తప్పుడు సర్వేలు చేపట్టి మైనారిటీ ముస్లిం లను బీసీ లో కలిపి బీసీలను మోసం చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మండిపడ్డారు. బీసీలకు రిజర్వేషన్ల పరంగా ఒక కుట్ర పూరితమైన వాతావరణం సృష్టించాలని రేవంత్ రెడ్డి ప్రభుత్వం చూస్తుందని బీసీలు ఎక్కడికక్కడ గ్రాహించాలని కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల 42 శాతం రిజర్వేషన్లు కల్పించే వరకు పోరాటం చెయ్యాలన్నారు.

## ఆలయ నిర్మాణానికి 20వేల రూపాయల విరాళం



**వెల్దండ మేజర్ న్యూస్:** మండల కేంద్ర సమీపంలోని కురుమల కుల దైవమైన బీరప్ప గుడి ఆలయ నిర్మాణానికి. మంగళవారం సైనికుల సంఘం మండల అధ్యక్షుడు. మట్ట. శేఖర్ గౌడ్. 20 వేల రూపాయల నగదును ఆలయ కమిటీ సభ్యులకు అందజేశారు తంబాలు.వెంకటయ్య.రాములు.జంగయ్య.రామకృష్ణ.కుమార్.విక్రమ్ పాల్గొన్నారు.

## మోసం చేసిన వ్యక్తిపై కేసు నమోదు

**నవాబుపేట్ మేజర్ న్యూస్:** వారసత్వంగా వచ్చిన భూమిని సహోదరులకు పట్టచేయకుండా కాలయాపన చేస్తున్న అన్నపై తమ్ముడు ఫిర్యాదు చేసిన సంఘటన మండల పరిధిలోని చౌడూరులో చోటు చేసుకుంది. ఎస్సై విక్రమ్ తెలిపిన వివరాల ప్రకారం చౌడూరు గ్రామానికి చెందిన సుంకరి శివ కుమార్ సర్వేనెంబర్ 146లో గల 4ఎకరాల పొలంను తన నలుగురు సోదరులకు చేయకుండా తాను ఒక్కని పేరు మీదనే రిజిస్ట్రేషన్ చేయించుకున్నారు. ఈ విషయం తన తమ్ముళ్లు అడగగా,శివకుమార్ చేస్తానని కాలయాపన చేస్తూ వస్తున్నాడని,సుంకర విజయకుమార్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై విక్రమ్ తెలిపారు.

## దాసర్లపల్లిలో గడపగడపకు బీజేపీ ప్రచారం



**ఉప్పునుంతల మేజర్ న్యూస్:** స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈ పార్టీ ఏర్పాటు చేసిన గడపగడపకు బిజెపి కార్యక్రమాన్ని ఉప్పునుంతల మండల ప్రధాన కార్యదర్శి చంద్రు ఆధ్వర్యంలో అధ్యక్షులు పరశురాం అధ్యక్షతన దాసర్లపల్లి గ్రామంలో ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ అభివృద్ధి కట్టుబడి ఉండి ప్రతి సమస్యను పరిష్కరించే దిశగా బిజెపి ప్రజలకు అండగా ఉంటుందని అధికారంలోకి వస్తే అభివృద్ధి పనులు వేగవంతం అవుతాయని వారు తెలిపారు. కార్యక్రమంలో బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## 8న పాలమూరు సాహితి అవార్డు ప్రదానోత్సవం

**పాలమూరు మేజర్న్యూస్:** తెలుగు సాహిత్యరంగంలో విశేషకృషి చేస్తున్న కవులకు గత పదిహేను సంవత్సరాలుగా పాలమూరు సాహితి కవితాసంపుటాలకు పురస్కారాలను అందజేస్తున్నది. 2024 సంవత్సరానికిగాను ప్రముఖ కవి డాక్టర్ కాంచనపల్లి గోవర్ధన్ రాజు రచించిన "పెంకుటిల్లు" కవితాసంపుటి ఎంపికైనట్లు పాలమూరు సాహితి అధ్యక్షులు డాక్టర్ భీంపల్లి శ్రీకాంత్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పురస్కారం కింద శాలువా, మెమెంటోలతో పాటు ఐదువేల నూటపదహార్ల నగదు బహుమతిని అందజేయనున్నట్లు ఆయన తెలిపారు. ఈ పురస్కార ప్రదానోత్సవ కార్యక్రమాన్ని మహబూబ్నగర్ జిల్లా కేంద్రంలోని లిటిల్ స్కాలర్స్ హైస్కూల్ లోగల కాళోజీ హాల్లో ఆగష్టు 8 న సాయంత్రం ఐదు గంటలకు నిర్వహించనున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా అడిషనల్ కలెక్టర్ డా.ఏనుగు నరసింహారెడ్డి విచ్చేస్తారని, జిల్లా కళాకారుల సంస్థ అధ్యక్షులు, ప్రముఖ న్యాయవాది వల్లపురెడ్డి మనోహర్ రెడ్డి సభకు అధ్యక్షత వహిస్తారని, విశిష్ట అతిథిగా ప్రముఖ సాహిత్యవేత్త, ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు శాఖ అసిస్టెంట్ ప్రొఫెసర్ ఎస్. రఘు, ఆత్మీయ అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ కాళోజీ అవార్డు గ్రహీత కోట్ల వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొంటారని, అలాగే పుస్తక పరిచయాన్ని ప్రముఖ యువకవి బోల యాదయ్య చేస్తారన్నారు. కావున ఈ కార్యక్రమానికి జిల్లాలోని కవులు, రచయితలు అధికసంఖ్యలో పాల్గొనవలసిందిగా ఆయన కోరారు.

## తల్లిపాలు బిడ్డకు అమృతం : సిడిపిఓ దమయంతి



**లింగాల, మేజర్ న్యూస్:** తల్లి పాలు బిడ్డకు అమృతం లాంటిదని, బిడ్డను రోగాలబారి నుంచి రక్షించే దివ్యమైన ఔషధమని చెప్పవచ్చని ఐసిడియస్ సిడిపివో దమయంతి అన్నారు. తల్లిపాల వారోత్సవాలలో భాగంగా మంగళవారం మండల పరిధిలోని అంబటిపల్లి గ్రామంలోని 3వ అంగన్వాడీ కేంద్రంలో బాలింతలు, గర్భిణీలకు తల్లిపాలతో బిడ్డకు కలిగే ప్రయోజనాలపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిడ్డ పుట్టిన వెంటనే తల్లి నుంచి వచ్చే ముర్రుపాలు పట్టడంతో శిశువులో వ్యాధినిరోధక శక్తిని పెంపొందిస్తుందని,శిశువు జీర్ణాశయ అభివృద్ధికి దోహద పడుతుంది అన్నారు. శిశువుకు ఆరోగ్య సమస్యలు రావడానికి ప్రధాన శత్రువు చలి అందువల్ల తల్లి తన బిడ్డను ఒడిలో ఉంచుకొని పాలివ్వడంతో సరిపడా వేడి అందుతుందన్నారు.శిశువుకు పాలు ఇవ్వడంతో తల్లికి సైతం ప్రయోజనమేనని వివరించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ గిరిజ, అంగన్వాడి టీచర్లు ,ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## జీలుగును రైతులు పంటలకు జీవ ఎరువుగా ఉపయోగించుకోవాలి. ఏవో శిరీష

### ప్రతి రైతు జీలుగా విత్తనాలపై అవగాహన పెంచుకోవాలి.

### ఏఈఓ జానకిరామ్తో కలిసి జీలుగాను పరిశీలించిన మండల వ్యవసాయ అధికారి శిరీష.



పెద్దకొత్తపల్లి. మేజర్ న్యూస్: చిన్న కారుపాముల గ్రామ శివారులో గల వ్యవసాయ భూమిలో రైతులు కొత్త సురేందర్ రెడ్డి, బండారు రేణుకలు జీవైరుగా జీలుగను ఉపయోగిస్తున్నారు. మంగళవారం మండల వ్యవసాయ అధికారి శిరీష పెద్దకారపాముల ఏఈఓ జానకిరామ్ తో కలిసి జీలుగును పరిశీలించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ రైతులు జీలుగా పంటను జీవ ఎరువుగా ఉపయోగించుకోవాలని సూచించారు. ప్రభుత్వం జీలుగు విత్తనాలను సబ్సిడీపై రైతులకు అందిస్తుందని పేర్కొన్నారు. పంట కాలానికి ముందే జీలుగు విత్తనాలను చల్లి ఏపుగా పెరిగిన తర్వాత విత్తనాలను విత్తేముందు భూమిని దున్నడం వల్ల భూమిలో జీలుగా కలిసిపోయి నేలకు సారవంతమైన ఎరువుగా ఉపయోగపడుతుందని రైతులు ఈ విషయాన్ని గమనించాలని కోరారు. అంతే కాదు జీలుగా కలుపు మొక్కల పెరుగుదలను నిరోధిస్తుందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో రైతులు, వ్యవసాయ అధికారులు పాల్గొన్నారు.

## భూ నిర్వాసితుల ప్లాట్ల కేటాయింపు వేగవంతం చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఉదండపూర్ రిజర్వాయర్ నిర్వాసిత కుటుంబాలకు కేటాయించే ప్లాట్ల పనులను వేగవంతంగా పూర్తిచేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని మినీ సమావేశ మందిరంలో రెవెన్యూ, ఇరిగేషన్, సర్వే ల్యాండ్ రికార్డ్స్, మిషన్ భగీరథ, సంబంధిత అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ ఉదండాపూర్ రిజర్వాయర్ కింద వల్లూరు, ఉదండపూర్, తుమ్మలకుంట తండా, రేగడిపట్టి తండా, చిన్నగుట్ట తండా, శామగడ్డ తండా, ఒంటిగుడిసె తండా, పోలేపల్లి వ్యవసాయ క్షేత్రంలో ఇండ్లు కోల్పోయిన నిర్వాసిత కుటుంబాలకు, అవార్డు అందుకున్న వారందరికి పునరావాసం కింద మూడు వందల గజాల స్థలం, వారి అవసరాలకు ప్రైమరీ హెల్త్ సెంటర్, ఇంటిగ్రేటెడ్ పాఠశాల, అంగన్వాడి కేంద్రాలు, వెటర్నరీ హాస్పిటల్, కమ్యూనిటీ హాల్స్, గ్రామ పంచాయతీ భవనం, పార్కులను, రోడ్లు, డ్రైనేజీలు, విద్యుత్, ఓవర్ హెడ్ ట్యాంక్, మిషన్ భగీరథ పైపులు వంటి మౌలిక సదుపాయాలు త్వరితగతిన పూర్తయ్యేలా పనులను చేపట్టాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. నిర్వాసితులకు కేటాయించే స్థలాలను అన్ని రకాల పనులను వేగవంతంగా పూర్తి చేసి వారికి కేటాయించాలని కలెక్టర్ అన్నారు. ఎక్కడ ఎటువంటి ఇబ్బందులు లేకుండా, ఎప్పటికప్పుడు పరిశీలించి సమస్యలను వెంటనే పరిష్కరించి పనులను వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను జిల్లా కలెక్టర్ ఆదేశించారు. అడిషనల్ కలెక్టర్ రెవెన్యూ ఎ. నరసింహా రెడ్డి, ఆర్డీవో నవీన్, ఇరిగేషన్, మిషన్ భగీరథ, సర్వే లాండ్ రికార్డు, పంచాయతీరాజ్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అడ్డాకుల తహసీల్దార్ కార్యాలయంలో తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**అడ్డాకుల, మేజర్ న్యూస్:** అడ్డాకుల మండల తహసీల్దార్ కార్యాలయంను మంగళవారం రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏనుగు నరసింహారెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు ఇసుకను ఏ విధంగా బుక్ చేస్తున్నది, భూభారతి, రేషన్ కార్డుల దరఖాస్తుల వివరాలను పరిశీలించారు. తహసీల్దార్ శేఖర్, డిప్యూటీ తహసీల్దార్ ఖలీద్, ఆర్ఐలు జశ్వంత్, శశికిరణ్, సీనియర్ అసిస్టెంట్ గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఆసుపత్రి నిర్మాణ పనుల్లో నాణ్యత పాటించాలి : జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



**కృష్ణ మేజర్‌న్యూస్:** మండల కేంద్రంలోని 30 పడకల ప్రభుత్వ ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ నిర్వహించారు. బడుగు బలహీన వర్గాల ప్రజలు అత్యవసర చికిత్సల నిమిత్తం ఇతర దూర ప్రాంతాలకు వెళ్లకుండా ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన చికిత్స పొందాలని ఉద్దేశంతో రూ.1 కోటీ 56 లక్షల మంజూరు చేసి రెండు ఎకరాల విస్తీర్ణంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నిర్మాణ పనులను జిల్లా కలెక్టర్ పర్యవేక్షించారు. అదేవిధంగా ఆస్పత్రి నిర్మాణ భవనంలో ప్లాస్టరింగ్ దశలో కొనసాగుతున్న మెడికల్ గది, స్టాఫ్ రూమ్, ఫార్మసి ఇమ్మ్యునైజేషన్ గదులను పరిశీలించారు. నిర్మాణ పనులు ఎప్పుడు పూర్తవుతాయని అధికారులను వివరాలు అడిగి తెలుసుకున్నారు. సంబంధిత అధికారులు మరో మూడు నెలల్లో నిర్మాణ పనులు పూర్తవుతాయని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. ఆసుపత్రి ప్రహరీ గోడ పనులలకు నిధులు మంజూరు అయ్యాయి లేదా అని అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ముడుమాల్ గ్రామ శివారులో ప్రభుత్వ భూములను జింకల పరిరక్షణ పార్కు కోసం అప్పగించారా లేదా అని, అటవీ శాఖ అధికారులకు వెంటనే భూములు అప్పగించాలని రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైన్ జిల్లా కలెక్టర్ ప్రణయ్ కుమార్, టీజీ ఎంఎస్ఐడిసి ఈఈ వేణుగోపాల్, డీఈ కృష్ణమూర్తి, ఏఈ సాయి మురారి, తహశీల్దార్ శ్రీనివాస్, ఆర్ఐ శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలి

### - జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి



**మహబూబ్‌నగర్, మేజర్ న్యూస్:** ఆగస్ట్ 15 న స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం లోని వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల నిర్వహణ ఏర్పాట్లపై వివిధ శాఖల అధికారులతో సమావేశం ఏర్పాటు చేసి సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో వేదిక,వి. ఐ.పి.లు, అధికారులు, మీడియా, ఇతరులకు సీటింగ్ ఏర్పాట్లు చేయాలని రెవెన్యూ డివిజనల్ అధికారిని ఆదేశించారు. పరేడ్ మైదానంలో త్రాగు నీరు,పారిశుధ్య ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ కమిషనర్ ను ఆదేశించారు. ముఖ్యఅతిధి సందేశం రూపొందించేందుకు ఆయా శాఖలు సాధించిన ప్రగతి నివేదికలు జిల్లా ముఖ్య ప్రణాళిక అధికారికి పంపించాలని అన్నారు. పట్టణంలోని ముఖ్య కూడళ్లు, ప్రభుత్వ కార్యాలయాలు విద్యుత్ దీపాలంకరణతో అలరించాలని అన్నారు. అటవీ, వ్యవసాయ, ఉద్యాన, జిల్లా గ్రామీణభివృద్ధి శాఖ, మెప్మా, మిషన్ భగీరథ, పశు సంవర్ధక శాఖ,విద్యా శాఖ, ఐ.సి.డి.ఎస్,మత్స్య శాఖ, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ, చేనేత జౌళి శాఖ లు స్టాళ్లు,వ్యవసాయ శాఖ, నగర పాలక సంస్థ, అటవీ శాఖ, పౌర సరఫరాల శాఖ,అర్.టి.సి.,పోలీస్,గృహ నిర్మాణం, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి, అగ్ని మాపక శాఖ శకటాలు ఆయా శాఖలు సాధించిన ప్రగతిని తెలుపుతూ ఏర్పాటు చేయా లని అన్నారు. ఎస్.పి.పోలీస్ బందోబస్తు, గార్డ్ ఆఫ్ ఆనర్ ఏర్పాటు చేయాలని అన్నారు. పాఠశాలల విద్యార్థులతో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించా లని డి.ఈ.ఓ.ను ఆదేశించారు. ఆయా శాఖలు ఉత్తమ ఉద్యోగులకు ప్రశంసా పత్రాలు అందించేందుకు ప్రతి డిపార్ట్మెంట్ సంఖ్య,ప్రతిపాదిత ఉత్తమ పని తీరు కనపరిచిన ఉద్యోగుల వివరాలు కలెక్టరేట్ కార్యాలయంకు పంపించాలని అన్నారు. మెడికల్, ఏమర్జెన్సీ వైద్య సేవలు అందించేం దుకు వైద్య బృదం ఏర్పాటు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిని ఆదేశించారు. నిరంతర విద్యుత్ సరఫరా, లైటింగ్, జనరేటర్ ఏర్పాటు చేయాలని ఎస్.పి.డి.సి.ఎల్. అధికా రిని ఆయన ఆదేశించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఏనుగు నర్సింహరెడ్డి, డి.ఎస్.పి. వేంకటేశ్వర్లు, ముఖ్యప్రణాళిక అధికారి రవీందర్, డి.ఈ.ఓ ప్రవీణ్ కుమార్, డి.ఫ్. ఓ సత్య నారాయణ జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారిణి జరీనా బేగం, డి.ఎస్.ఓ గంప శ్రీనివాస్ వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## కళ్యాణ లక్ష్మి / షాదీ మూరక్ చెక్కుల పంపిణీ చేసిన ఎమ్మెల్యే



**గద్వాల ప్రతినిధి మేజర్‌న్యూస్:** జిల్లాకేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నందు గద్వాల నియోజకవర్గం గట్టు మండలం పరిధిలోని వివిధ గ్రామానికి చెందిన ఆడపడుచులకు కళ్యాణిలక్ష్మి/ షాదీమూరక్ చెక్కులను ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ చేతులమీదుగా లబ్ధిదారులకు చెక్కులను అందజేయడం జరిగినది. 21 మంది ఆడపడుచులు లబ్ధిదారులకు ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్ రెడ్డి చేతుల కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కులు 1లక్ష 116 రూపాయలు చెక్కులను అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో పేదింటి ఆడపడుచుల కోసం సీఎం రేవంత్ రెడ్డి కళ్యాణలక్ష్మి పథకం పెళ్లిళ్లకు కానుకగా లక్ష 116 రూపాయలను అందించడం జరుగుతుంది. కళ్యాణ లక్ష్మి/ షాదీ ముబారక్ చెక్కుల పేద ఇంటి ఆడపడుచులకు పంపిణీ చేయడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా రైతులకు రైతుబంధు రైతు బీమా రైతు రుణమాఫీ, సన్న బియ్యము, మహిళలకు ఉచిత ప్రయాణం 500 గ్యాస్ సిలిండర్, వంటి పథకాలను తెలంగాణ ప్రభుత్వం ఎన్నికల హామీల చెప్పిన ప్రకారం ఒక దానికో తర్వాత ఒకటి నెరవేరుతుందని తెలిపారు. మీరందరి ఆశీర్వాదంతో నేను రెండోసారి ఎమ్మెల్యేగా గెలుపొందడం జరిగింది. కాబట్టి ప్రజలకు మేలు చేయాలని అభివృద్ధిని కొనసాగించాలని. సంక్షేమ పథకాలు మీ అందరికీ అందించాలని అధికార పార్టీకి మద్దతు తెలపడం జరిగింది. అధికార పార్టీలో భాగస్వామ్యం సంక్షేమ పథకాలు నియోజ కవర్గ అభివృద్ధికి అవకాశం ఉంటుందని అభివృద్ధికార పార్టీకి మద్దతు తెలిపి నియోజకవర్గం అభివృద్ధికి కృషి చేయడం జరుగుతుందని తెలిపారు. మహిళలు ఈ కళ్యాణలక్ష్మి, డబ్బులను వృధా చేయకుండా అవసరానికి వినియోగించు కోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, వ్యవసాయ మార్కెట్ యార్డ్ ఛైర్మన్ కురువ హనుమంతు, ,మాజీ జడ్పీ చైర్మన్ బండారి భాస్కర్, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, జి. వేణుగోపాల, మాజీ ఎంపీపీ జె విజయ్ కుమార్,మాజీ జడ్పిటిసి రాజశేఖర్, మాజీ ఎంపీటీసీలు ఆనంద్‌గౌడు, ఆలీ, మాజీ సర్పంచ్లు సిద్దరామప్ప, షేక్షీకె, నాయకులు ఉరుకుందు, చంద్రశేఖర్, ఆంజనేయులు, సురేష్, రామకృష్ణ నాయుడు, మధుసూదన్ రెడ్డి, తిమ్మప్ప, నాగరాజు, కిరణ్, పూడూరు చిన్నయ్య, నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఊట్కూర్ మండల రైతులకు 2025-26 సంవత్సరానికి సబ్సిడీ వ్యవసాయ పరికరాలు

**ఊట్కూర్ మేజర్‌న్యూస్:** రైతులకు 2025 26 సంవత్సరానికి సబ్సిడీ వ్యవసాయ పరికరాలను అందించే సబ్- మిషన్ అండ్ అగ్రికల్చర్ మేకనైజేషన్ పథకానికి సంబంధించి మంగళవారం మండల వ్యవసాయ అధికారి పత్రిక ప్రకటన చేశారు.గతంలో యాంత్రికరణ పథకాల నుండి ప్రయోజనం పొందని వ్యవసాయ రైతులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వబడుతుంది.ఎస్సీ, ఎస్టీ, మహిళలు చిన్న సన్న కారు రైతులు 5 ఎకరాల కంటే తక్కువ భూమి ఉన్నవారు 50% సబ్సిడీని, పెద్ద రైతులు 40% సబ్సిడీ పొందుతారు. ఈ పథకంలో బ్యాటరీ చేతిపంపులు విద్యుత్ తో పని చేసే స్ప్రేయర్లు, రోటేవేటర్లు, బ్రష్ కట్టర్లు, కల్టివేటర్లు, ఎంబి నాగలి, కేజీ వీల్స్, వివిధ పరికరాలు అందిస్తుంది. అల్టివేటర్లు, ఎంబి నాగలి, మరియు కేజ్ వీల్స్, కోసం ట్రాక్టర్ యొక్క ఆర్సీ రైతు పేరు మీద ఉండాలి, భూమి జీవిత భాగస్వామి పేరుమీద ఉండాలి. వ్యవసాయ యాంత్రికరణకు అప్లికేషన్ ఇవ్వదలచిన వారు మండల వ్యవసాయ కార్యాలయం లేదా గ్రామ వ్యవసాయ విస్తరణ అధికారిని ఈనెల 15 తేదీ లోపు సంప్రదించాలని అన్నారు.అందుకు కావలసిన పత్రాలు.అప్లికేషన్ ఫారం, పట్టాదారు పాస్ పుస్తకం జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ట్రాక్టర్ ఆర్సి జిరాక్స్. లబ్ధిదారుల ఎంపిక తర్వాత సంబంధిత పరికరం సరఫరా చేసే కంపెనీ పేరున డిడి తీయాల్సి ఉంటుంది.మరిన్ని వివరాలకు మండల వ్యవసాయ కార్యాలయంలో సంప్రదించగలరు.

విలేకరులు కావలెను
సంచలన దినపత్రికగా పేరొందిన నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
లో పనిచేసేందుకు ఆసక్తి కలిగిన విద్యావంతులకు, విలేకరులకు
మహబూబ్‌నగర్ జిల్లా : హన్వాడ, భూత్పూర్, మూసాపేట, కౌకుంట్ల,
నారాయణపేట జిల్లా : కోస్గి, కోస్గి రూరల్
ఏరియాల్లో అవకాశం కల్పిస్తోంది.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
ఆసక్తి కలిగిన వారు సంప్రదించాల్సిన నెంబరు
8008622757